www.vishalabharati.com
epaper:vishalabharati.com

1 ANNIVERSARY

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:14, శుక్రవారం, 03.11. 2023




## క్రెడాయ్ హైదరాబాద్ బృందానికి నూతన సారథ్యం

అధ్యక్షుడిగా ఎన్నికైన రాజశేఖర్ రెడ్డి ..మిగతా 2 లో



# కేసీఆర్ డిజైన్ చేస్తే గిట్లనే ఉంటది..

- ప్రాజెక్టులకు ప్రమాదం ముప్పు ఉందని ముందే చెప్పాం..
- మేడిగడ్డను హెలికాప్టర్‌లో పరిశీలించిన రాహుల్ గాంధీ
- ప్రాజెక్టు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత
- బీఆర్ఎస్అవినీతి పిల్లర్ల కుంగుబాటుతో తేలిపోయింది..
- కాంగ్రెస్‌వేసిన శ్రీశైలం, సాగర్ నేటికీ చెక్కు చెదరలే..
- తెలంగాణలో ఆ మూడు పార్టీలు మిలాఖత్‌అయినయ్..
- బీఆర్ఎస్,బీజేపీ, ఎంఐఎం పై రాహుల్‌ఫైర్


**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ డ్యామేజీని పరిశీలించారు. దాదాపు గంటన్నరపాటు రాహుల్ పర్యటన కొనసాగింది. అయితే ప్రాజెక్టు వద్ద భారీగా మోహరించిన పోలీసులు ముందుగా ఆయన్ని అంగీకరించలేదు. చివరకు కాంగ్రెస్ శ్రేణుల రిక్వెస్ట్‌తో ఏరియల్ సర్వేకు పోలీసులు అనుమతి ఇచ్చారు. దీంతో రాహుల్ హెలికాప్టర్‌లోనే మేడిగడ్డను పరిశీలించారు.

**తెలంగాణ ఎన్నికల్లో ఆ మూడు పార్టీలూ కలిసి పనిచేస్తున్నయ్..**

ఈ అసెంబ్లీ ఎన్నికలు దొరల తెలంగాణకు, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ , ఎంఐఎం కలిసి పనిచేస్తున్నాయని ఆయన ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలో రాహుల్ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికారత సదస్సులో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్

..మిగతా 2 లో



# రాహుల్ కు ఎవుసం ఎరుకేనా?

- ధరణిని రద్దు చేస్తానంటాడా?
- అలా చేస్తే దళారి రాజ్యం రావడం ఖాయం
- ఓటే ప్రజల వజ్రాయుధం
- కాంగ్రెస్ మాట విని ఆగం కావొద్దు
- నిర్మల్, ధర్మపురి, బాల్కొండ సభల్లో సీఎం కేసీఆర్



**విశాలభారతి, ధర్మపురి/ నిర్మల్ / బాల్కొండ:**

ధరణిని బంగాళాఖాతంలో వేస్తానంటున్న రాహుల్ గాంధీకి ఎద్దు, ఎవుసం ఎరుకనా? అంటూ సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ధర్మపురిలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. ధరణి పోర్టల్ రాక ముందే అనేక భూమి గొడవలు ఉండేని, ధరణి వచ్చాక రైతుల భూములు భద్రంగా ఉన్నాయని అన్నారు. ధరణితో దళారీలు, లంచాలు లేకుండా మండల కేంద్రాల్లోనే వెంటనే రిజిస్ట్రేషన్లు అవుతున్నాయని చెప్పారు. నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రజల హక్కుల రక్షణ కోసం పుట్టిందే బీఆర్ఎస్ అని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు అయినా ప్రజాస్వామ్యానికి రావాల్సిన పరిణతి రావట్లేదని అభిప్రాయపడ్డారు. ఎన్నికల్లో నిలబడే వ్యక్తుల వెనుక ఉండే పార్టీల చరిత్ర ఏంది? ఏం చేసింది? ప్రజల గురించి ఆ పార్టీ నడవడిక ఏంది? ఆ పార్టీ దృక్పథం ఏంది? అనే విషయాలపై చర్చ చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజలు గెలిచే వరకు సరైన అభివృద్ధి లేకుండా ఉంటుందన్నారు. ఓటు వజ్రాయుధమని, తలరాతను మారుస్తుందని అన్నారు. ఎన్నోసార్లు కాంగ్రెస్‌కు అవకాశమిచ్చినా చేసిందేమీ లేదని, కానీ మరో సారి ఛాన్స్ ఇవ్వండని అడుగుతుతోందని విమర్శించారు. కొప్పుల ఈశ్వర్ గెలిచాక ధర్మపురి ఎలా అభివృద్ధి చెందింది? అంతకు ముందు ఎలా ఉందో గమనించాలని కోరారు. టెయిల్ ఎండ్ కాలువలు, ప్రాజెక్టులు, నీళ్లు, చాలా అభివృద్ధి పనులను కొప్పుల పూర్తి చేయించారని కొనియడారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల్లో పూడికలు తీసుకుంటే భూగర్భ జలాలు పెరిగాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు రాష్ట్రంలో అంతా అస్తవ్యస్తంగా ఉండేదని, అనేక సమస్యలు కొట్టుమిట్టాడుతుండేవని అన్నారు. కొత్త రాష్ట్రంలో నాడు కరెంటు, మంచినీళ్లు, సాగునీరు లేదని, ప్రజలు వలస వెళ్లేవారని, ఎక్కడ చూసినా అంధకారం ఉండేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంచినీళ్ల సమస్య లేదని, దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఒకేఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని చెబితే తాము

..మిగతా 2 లో

# 'మేడిగడ్డ' ను సగం కూల్చాల్సిన పరిస్థితి..

- నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా
- కేసీఆర్ అంటే.. కాళేశ్వరం కరప్షన్ రావు
- కేంద్రంతో కలిసి కాంగ్రెస్ లీడర్లపై ఐటీ దాడులు చేయిస్తున్నకేసీఆర్
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపణ



..మిగతా 2 లో




# నేడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్

### వెంటనే నామినేషన్లు షురూ

**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రేపు కీలక ఘట్టానికి తెర లేవనున్నది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్‌ను శుక్రవారం కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా విడుదల చేయనుంది. ఇందుకోసం సీఈసీ .. రాష్ట్ర గవర్నర్ అనుమతి కూడా తీసుకుంది. నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే నామినేషన్ల దాఖలు ప్రక్రియ కూడా మొదలుకానుంది. రేపటి నుంచి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ప్రతీ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అయితే ఈ నెల 8 నుంచి 10 వరకు మంచి ముహూర్తాలు వుండటంతో అభ్యర్థులు

..మిగతా 2 లో

# రాష్ట్రానికి మోడీ

- 7, 11న భారీ బహిరంగసభలు
- బీసీ నినాదమే ప్రధాన ఎజెండా
- దశల వారీగా మంత్రులు కూడా..
- తెలంగాణపై బీజేపీ హైకమాండ్ ఫోకస్



**విశాలభారతి, హైదరాబాద్:**

తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని భారీగా నిర్వహించేందుకు బిజెపి సన్నాహాలు చేస్తోంది. ఇందులోభాగంగా ప్రధానితో సహా పలువురు కేంద్ర మంత్రుల్ని కూడా రప్పిస్తోంది. ఈ నెల 7, 11 తేదీల్లో జరిగే బహిరంగ సభలలో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రానున్నారు. నామినేషన్ల పర్వం ముగిశాక, దశలవారీగా కేంద్ర మంత్రులు కూడా ప్రచారంలో పాలు పంచుకోనున్నారు. విజయం కోసం శక్తియుక్తులన్నీ ఒడ్డుతున్న బిజెపి ప్రచారం నిమిత్తం మూడు హెలికాప్టర్లను రప్పిస్తోంది. ఇందులో ఒకటి పూర్తిగా బండి సంజయ్ కు కేటాయించారు. మరో రెండింటిని కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ సహా ఇతర ముఖ్య నేతలకు కేటాయించినట్లు తెలుస్తోంది.

**ఏడో తేదీన పరేడ్ గ్రౌండ్‌లో బీసీల ఆత్మగౌరవ సభ**

ఏడో తేదీన నిర్వహించబోయే సభ బీసీల సభకా నిర్వహించే అవకాశం ఉంది. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఈ బీసీల ఆత్మగౌరవ సభ నిర్వహించబోతున్నట్టు

..మిగతా 2 లో




# ఐటీ దాడుల వెనుక.. బీఆర్ఎస్, బీజేపీ కుట్ర!

- ఎన్నికల వేళ కలకలం రేపుతోన్న తనిఖీలు
- కాంగ్రెస్ నేతలే లక్ష్యంగా సోదాలపై అనుమానాలు
- దాడులను తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ పార్టీ
- బీజేపీ, బీఆర్ఎస్ డైరెక్షన్ లోనే అంటూ ఆరోపణ
- మహేశ్వరం కాంగ్రెస్ నేతల ఇండ్లపైనే రైడ్స్
- తిరుపతిలో ఉన్న బడంగ్‌పేట మేయర్ ఇంట్లో చెకింగ్స్

# కాంగ్రెస్‌తో సీపీఎం కటీఫ్

- హస్తం పార్టీ స్పందన కోసం ఎదురుచూసి విసిగిపోయాం
- మేం ఎన్నో మెట్లు దిగాం .. కానీ కాంగ్రెస్ బెట్టుకు పోయింది
- ఇంత అవమానకరంగా పొత్తులు పెట్టుకోవాల్సిన అవసరం లేదు
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**విశాలభారతి, తెలంగాణ బ్యూరో:**

కాంగ్రెస్ తో కలిసి పోటీ చేాయలన్న ఆలోచనను సీపీఎం విరమించుకుంది. ఇప్పటి వరకూ చర్చలు జరిపినా కాంగ్రెస్ ఏమీ చెప్పకపోవడంతో సొంతంగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నామని సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. చర్చల్లో కాంగ్రెస్ వైర్, మిర్యాలగూడ ఇస్తామన్నారని కానీ తర్వాత ఏ విషయం చెప్పడం లేదన్నారు. మిత్రృత్వంలో చప్పట్లో కొట్టాలంటే రెండు చేతులు ఉండాలని.. ఒంటి చేత్తో శబ్దం రాదని తమ్మినేని సీతారాం స్పష్టం చేశార. నిన్ననే నిర్ణయం తీసుకుందామనుకున్నాం కానీ.. భట్టి విక్రమార్క ఫోన్ చేసి.. తొందరపడి ఏ నిర్ణయం తీసుకోవద్దని కోరారన్నారు. అందుకే గురువారం మధ్యాహ్నం వరకూ ఎదురు చూశామన్నారు. కానీ ఎలాంటి స్పందన లేకపోవడంతో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. చర్చల సమయంలో ఎన్నో మెట్లు దిగి మాట్లాడామన్నారు. ఇంత అవమానకరంగా పొత్తులకు వెళ్లాల్సినవ్సరం లేదని స్పష్టం చేశారు. కమ్యూనిస్టులు ప్రాధాన్యతను నిలబెట్టుకోవాల్సిన అవసరం వచ్చిందని.. ఇప్పుడున్న పరిస్థితుల్లో విడిగా పోటీ చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. ఉభయకమ్యూనిస్టు పార్టీలు కలిసి నిర్ణయం తీసుకోలేదు. సీపీఐ పార్టీ ఇంకా నిర్ణయం ప్రకటించాల్సి ఉంది. రెండు రోజులు ఎదురు చూస్తామని ఆ పార్టీ నేత నారాయణ ప్రకటించారు. అయితే సీపీఎం మాత్రం.. కాంగ్రెస్ పార్టీ సీట్లు

..మిగతా 2 లో



# రాహుల్ కు ఎవుసం ఎరుకేనా?

మొదటిపేజీ తరువాయి

పెట్టలేదని ఫలితంగా తెలంగాణకు రావాల్సిన రూ.25 వేల కోట్లను మోదీ ఇవ్వలేదని విమర్శించారు. విద్యారంగంలో అన్ని వర్గాల ప్రజలకు రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టుకున్నామని గుర్తు చేశారు. గతంలో ఏ ప్రభుత్వం రైతులకు ఆర్థిక సాయం చేయాలని ఆలోచించలేదని విమర్శించారు. దేశంలో 'రైతు బంధు'ను సృష్టించిందే తానేనని కేసీఆర్ చెప్పారు. గతంలో రాబంధులు తప్ప 'రైతు బంధు' లేరని అన్నారు. నేడు రైతు బంధుతో రైతులందరూ అప్పులు, దళారుల బాధ లేకుండా సంతోషంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతాంగానికి ఉచిత కరెంటును ఇస్తూ, ధాన్యాన్ని మొత్తం కొంటున్నట్లు తెలిపారు. ప్రమాదవశాత్తూ రైతులు చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతు బీమా అందిస్తున్నట్లు చెప్పారు. రైతులు పంట అమ్మితే వచ్చే డబ్బులు డైరెక్ట్‌గా వారి బ్యాంక్ అకౌంట్లలో పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ధరణి తీసేస్తే రైతులకు వచ్చే రైతు బంధు, రైతు బీమా, పంట కొనుగోలు డబ్బులు ఎలా వస్తాయంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ రాజ్యమే పైరవీకారులు, దళారుల రాజ్యం అని విమర్శించారు. కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేస్తారని హెచ్చరించారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే రైతుల దగ్గర రెండు వేలు, మూడు వేలు వసూలు చేసేవారని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు కొప్పుల ఈశ్వర్ 80 వేల మెజార్టీతో గెలువగానే ధర్మపురి నియోజకవర్గం మొత్తానికి దళిత బంధును ఒక్కసారిగా మంజూరు చేస్తానని కేసీఆర్ అన్నారు. తరతరాలుగా దోపిడీ, అణిచివేతలకి గురైన దళితుల సంక్షేమం కోసమే దళిత బంధును పెట్టినట్లు చెప్పారు. దేశంలో ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి కూడా దళిత బంధు లాంటి పథకం గురించి ఆలోచించలేదన్నారు. రాష్ట్రాభివృద్ధికి ప్రామాణికమైన తలసరి ఆదాయం, విద్యుత్ తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని వివరించారు. కుల మతాలు చూడకుండా అందర్నీ కలుపుకుంటూ పదేళ్లలో అనేక రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా చేశామని కేసీఆర్ అన్నారు. ధర్మపురి ఆలయానికి రూ.100 కోట్లు కేటాయించామని, అవసరమైతే మరిన్ని నిధుల్ని కేటాయిస్తామని చెప్పారు. కొప్పుల ఈశ్వర్ ను గెలిపిస్తే ధర్మపురి నియోజకవర్గం మరింత అభివృద్ధిని సాధిస్తుందని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాడు గోదావరంటే రాజమండ్రి, కృష్ణా పుష్కరాలంటే విజయవాడనే ఉండేదని, ధర్మపురిలో గోదావరి పుష్కరాలను నిర్వహించాలని తాను డిమాండ్ చేసేదాక ఇక్కడున్న ఏ నాయకులకు ఆ సోయి లేకపోయిందని గుర్తు చేశారు.

# రాష్ట్రానికి మోడీ

మొదటిపేజీ తరువాయి

సమాచారం. ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరై ఆ కమ్యూనిటీకి భరోసా ఇచ్చేలా ప్రసంగించబోతున్నట్టు సమాచారం. స్వయంగా బీసీ అయిన ప్రధాని మోడీ ఆ సభలో పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా బీసీలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేయబోతున్నట్టు రాజకీయవర్గాలు చెబుతున్నాయి.

**ఇప్పటికే బీసీ సీఎం నినాదం**

బీజేపీ ఈ ఎన్నికల్లో బీసీ నినాదం తీసుకుంది. రాష్ట్రంలో బీసీలను తన వైపు ఆకర్షించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టింది. బీజేపీ.. బీసీల పార్టీ అనే అభిప్రాయాన్ని తీసుకెళ్లేలా వ్యూహాలు అమలు చేస్తున్నది. బీజేపీ ప్రకటిస్తున్న అభ్యర్థుల జాబితాలో బీసీలకు పెద్ద పీటు వేస్తూ వస్తున్నది. 52 మంది అభ్యర్థులతో విడుదల చేసిన బీజేపీ తొలి జాబితాలో 20 మంది బీసీ నేతలకు టికెట్ ఇచ్చింది. తాజాగా 35 మందితో విడుదల చేసిన మూడో జాబితాలోనూ 13 మంది బీసీ అభ్యర్థులను ప్రకటించింది. అలాగే నామినేషన్ల పర్వం ముగిసిన తరువాత ఈ నెల 15 నుంచి తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని భాజపా ఉద్ధృతం చేయనుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్రమంత్రులు, జాతీయ నాయకులు ప్రచారపర్వంలో పాల్గొననున్నారు. ఈ నెల 19వ తేదీ తరువాత మరోసారి ప్రధాని తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలంగాణలో పర్యటించారు.

# కేసీఆర్‌కు కామారెడ్డి ఫేయర్

- పోటీకి 100 మంది పౌల్ట్రీ రైతులు రెడీ
- ఆత్మీయ సమ్మేళనంలో కీలక నిర్ణయం
- విడతలవారీగా నామినేషన్లు వేయనున్న రైతులు

**విశాలభారతి, కామారెడ్డి:** తెలంగాణ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే. తన సొంత నియోజకవర్గమైన గజ్వేల్‌తో పాటు ఈ సారి ఎన్నికల్లో కామారెడ్డి నుంచి కూడా పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో కూడా గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల నుంచి కేసీఆర్ పేరు ఉంది. కేసీఆర్ రెండు స్థానాల నుంచి పోటీ చేయనుండటం రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది. ఈ నెల 9వ తేదీన రెండు స్థానాలకు కేసీఆర్ నామినేషన్ వేసేందుకు ముహూర్తం ఖరారు అయింది. నామినేషన్ వేయడానికి ముందు దేవాలయంలో కేసీఆర్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అయితే కామారెడ్డిలో పోటీ చేస్తున్న కేసీఆర్‌కు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నామినేషన్లు వేసేందుకు 100 మంది రైతులు రెడీ అయ్యారు. 100 మంది పౌల్ట్రీ రైతులు కేసీఆర్‌పై నామినేషన్ వేయాలని నిర్ణయించుకున్నారు. పౌల్ట్రీ ధరలను కార్పొరేట్ శక్తులు నిర్ణయిస్తున్నాయని, దీని వల్ల తమకు అన్యాయం జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పట్టించుకోకపోడంతో దానికి నిరసనగా కేసీఆర్‌పై పోటీ చేయాలని రైతులు నిర్ణయించుకున్నారు. గురువారం కామారెడ్డి జిల్లాలోని పద్మాశాలి సంఘ భవనంలో పౌల్ట్రీ ఫార్మర్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో చికెన్ సెంటర్స్ అసోసియేషన్, ట్రేడర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులకు తమ మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. తమ డిమాండ్ల సాధన కోసం కామారెడ్డిలో కేసీఆర్‌పై 100 మంది పౌల్ట్రీ రైతులు నామినేషన్లు వేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తమ డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. రేపటి నుంచి నామినేషన్ల ప్రక్రియ మొదలు కానుండటంతో.. విడతల వారీగా 100 మంది పౌల్ట్రీ రైతులు నామినేషన్లు వేస్తారని చెప్పారు. పౌల్ట్రీ ధరలను రైతులే నిర్ణయించుకునేలా అవకాశం కల్పించాలని, రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నట్లుగానే.. పౌల్ట్రీ రంగానికి కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సెంట్రల్ బోర్డు ద్వారా పౌల్ట్రీ రంగానికి ఇచ్చే 50 శాతం సబ్సిడీని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రో ఇన్ ఛార్జెస్ ప్రభుత్వమే నిర్ణయించాలని, ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న మక్కలు పౌల్ట్రీ రంగానికి 28 శాతం సబ్సిడీకి ఇవ్వాలని అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. తమ న్యాయపరమైన డిమాండ్లపై ఒత్తిడి తెచ్చేందుకు నామినేషన్లు వేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఓన్ ఫార్మర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రావు పాల్గొన్నారు. ఒకేసారి 100 మంది నామినేషన్లు వేయనుండటంతో కామారెడ్డి నియోజకవర్గంపై రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టి పడింది. ఎక్కువమంది నామినేషన్లు వేయడం వల్ల కేసీఆర్‌కు ఏమైనా నష్టం జరుగుతుందా? అనే చర్చ జరుగుతోంది. గతంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో నిజామాబాద్‌లో కవితపై పసుపు రైతులు పెద్ద ఎత్తున నామినేషన్లు వేశారు. కవిత ఓటమి చెందటానికి ఇది కూడా ఒక కారణమైంది.

## బీజేపీ, జనసేన పొత్తుపై రచ్చ

- నాగర్ కర్నూల్ టికెట్‌పై గందరగోళం
- బీజేపీ స్టేట్ ఆఫీస్ వద్ద నిరసనలు

**విశాల భారతి, హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన పొత్తు, సీట్ల వ్యవహారంలో చర్చలు జరుగుతున్న సమయంలో బీజేపీలో టికెట్ల లొల్లి షురూ అయ్యింది. ఇప్పటికే కూకట్‌పల్లి, శేర్ లింగంపల్లి స్థానాలు జనసేనకు ఇస్తున్నారని ప్రచారం జరగడంతో ఆ ప్రాంతానికి చెందిన నేతలు నిరసనకు దిగారు. తాజాగా నాగర్ కర్నూల్ టికెట్ జనసేనకు కేటాయిస్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ దిలీపాచారి ఇవాళ ఆయన అనుచరులతో కలిసి బీజేపీ స్టేట్ ఆఫీస్ వద్ద నిరసనకు దిగారు. జనసేన వద్దు.. బీజేపీ ముద్దు అని నినాదాలు చేశారు. జనసేన అసలు తెలంగాణలో లేదని, అలాంటప్పుడు టికెట్ ఎలా ఇస్తారని ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో బీజేపీ స్టేట్ ఆఫీస్ నిరసనలతో అట్టుడికింది.



## టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

- కాంగ్రెస్ ఆర్మూర్ నియోజకవర్గ అభ్యర్థి వినయ్ కుమార్ రెడ్డి

**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని కాలయాపన చేసిందని విమర్శించారు విజయభేరి యాత్రలో భాగంగాగురువారంఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి మిర్దపల్లి, రాంపూర్, ఇస్సాపల్లి, గుత్ప, దేగాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో వినయ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికొక ఉద్యోగం అని చెప్పి కెసిఆర్ ఇంటికి 5 ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు కాని నిరుద్యోగ యువతకు పదేళ్లలో ఉద్యోగాలు ఇవ్వలేదు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని అన్నారు, దళిత బంధు జాడ లేదు అని ఊరికి రెండు వందల దళిత కుటుంబాలు ఉంటే ఒక్కరికీ మాత్రమే దళిత బంధు ఇచ్చి దగా చేసాడు అని అన్నారు, ఈ గ్రామాల్లో గుత్ప, దేగాం ఎత్తిపోతాల ద్వారా సస్యశ్యామలం చేసాం అని అన్నారు, ఆరోగ్యశ్రీ, ఫీజు రియేంబర్స్‌మెంట్, మోడల్ స్కూల్స్, వంటి పథకాలు తెచ్చాం అని అన్నారు, ధరణి తొ రైతులు అందరిని ఇబ్బందులకు గురి చేసాడు అని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తాం అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తాం అని తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు కోలా వెంకటేష్, పుట్టింటి శ్రీనివాస్ రెడ్డి, దూదిగాం ప్రమోద్, విట్టం జీవన్, సాయిబాబ గౌడ్, చిన్నారెడ్డి, ముక్కెర విజయ్, మధు, శంకర్, శ్రీనివాస్, మల్లరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



క్రెడాయ్ హైదరాబాద్ బృందానికి

## నూతన సారథ్యం

**అధ్యక్షుడిగా ఎన్నికైన రాజశేఖర్ రెడ్డి**

**విశాల భారతి, హైదరాబాద్ :** క్రెడాయ్ హైదరాబాద్ కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. 2023 25 వరకు నూతన మేనేజింగ్ కమిటీని నియమించినట్లు ప్రకటించింది. కొత్త బృందానికి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షుడిగా నాయకత్వం వహించనుండగా, ప్రధాన కార్యదర్శిగా బి. జగన్నాథరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ గా ఎన్ జైదీప్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి ప్రదీప్ రెడ్డి, సిజి మురళీమోహన్, కొత్తపల్లి రాంబాబు, ఎం శ్రీకాంత్ ఎన్నిక కాగా, కోశాధికారిగా మనోజ్ కుమార్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులుగా జి. నితీష్ రెడ్డి, క్రాంతి కిరణ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా ఎ. వెంకట్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సంజయ్ కుమార్ బన్సల్, అమరేందర్ రెడ్డి, సుశీల్ కుమార్ జైన్, మోరిశెట్టి శ్రీనివాస్, ముసునూరు శ్రీరామ్, ఎన్.వంశీధర్ రెడ్డి , ఎన్నిక కావటంతోపాటుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అందరం కలిసి పని చేయనున్నారు. మెరుగైన సామర్థ్యం, ఉత్పాదకతను సులభతరం చేయడానికి, నగరంలో స్థిరమైన రియల్ ఎస్టేట్ వృద్ధిని ప్రోత్సహించడానికి మరియు 'అందరికీ గృహాలు' అనే లక్ష్య సాకార దిశగా నిర్వహించే కార్యక్రమాలను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయటం తో పాటుగా, ఎత్తైన ఆధునిక భవనాలను నిర్మించే అవసరాలకు అనుగుణంగా శ్రామిక శక్తి యొక్క సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కొత్త బృందం ఎజెండాను నిర్దేశించుకుంది. కొత్త మేనేజింగ్ కమిటీ ఎజెండాను క్రెడాయ్ హైదరాబాద్ నూతన ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. "ఈ నెలలో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నందున మేము చాలా కీలకమైన సమయంలో బాధ్యతలు స్వీకరిస్తున్నం. రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతుందన్న నమ్మకం ఉంది. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి కనిపిస్తుంది మరియు నివాస , వాణిజ్య స్థలం రెండింటికీ ఒకే తరహా వృద్ధి కొనసాగుతోంది. తాజా నివేదిక ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరం 9 నెలల్లో లగ్జరీ హౌసింగ్ విభాగంలో 260% వృద్ధిని హైదరాబాద్ నమోదు చేసింది, ఇది ఇంకా కొనసాగే అవకాశం ఉంది. క్యూ3 2023లో 2.9 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ లావాదేవీలతో నగరం దేశంలోనే అత్యధిక కొత్త కార్యాలయాలు మరియు స్వీకరణ ను నమోదు చేసింది. ఇది రియల్ ఎస్టేట్‌లో తాజా వృద్ధిని మరియు డిమాండ్‌ను ప్రేరేపిస్తుంది. కమర్షియల్, రిటైల్, వేర్‌హౌసింగ్ మరియు రెసిడెన్షియల్ రియల్ ఎస్టేట్ అంతటా డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని మేము ఆశిస్తున్నాము , ఇది పెరిగిన కార్యాచరణ కారణంగా ధరల పెరుగుదల మరియు ఉద్యోగ సృష్టిని ప్రేరేపిస్తుంది..." అని అన్నారు.

# కేసీఆర్ డిజైన్ చేస్తే గిట్లనే ఉంటది..

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పేరిట కరప్షన్ చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం కట్టామని గొప్పలు చెప్పుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, డొల్లతనం మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్ల కుంగుబాటుతో బట్టబయలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి కేటాయించిన డబ్బులు ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసమే పూర్తిగా ఖర్చు పెట్టి ఉంటే.. ఇలాంటి కుంగుబాటు వచ్చి ఉండేది కాదు. ప్రాజెక్టు కు కేటాయించిన లక్ష కోట్లల్లో సగం డబ్బులను దోపిడీ చేసి నాసిరకంగా నిర్మాణం చేయడం వల్లే బ్యారేజ్ పిల్లర్లు కుంగాయి. ఆధునిక టెక్నాలజీ లేని రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల నెట్టెంపాడు బీమా తదితర ప్రాజెక్టు నేటికీ పటిష్టంగా ఉన్నాయి. కాళేశ్వరం నిర్మాణం చేసి సక్కగా రెండేండ్లు తిరగకముందే ఇలా బ్యారేజ్ కుంగివడం బాధాకరం. "చిన్నపాటి వర్షాలకే మేడిగడ్డ బ్యారేజీ కుంగితే భారీ వరదలు వస్తే తట్టుకొని నిలబడే పరిస్థితి కనిపించడం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఏటీఎం గా మారిందని చెప్తున్న ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా లు ఎందుకని చర్యలు తీసుకోకపోవడం లేదు. చిన్నపాటి ఇంటికే ఇంజనీర్‌తో డిజైన్ చేయిస్తాం. లక్ష కోట్ల రూపాయలతో నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ ఎలా డిజైన్ చేస్తారు. ఇంజనీర్ల పనిని ఇంజనీర్లను చేయిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చి ఉండేది కాదు. సీఎం కేసీఆర్ డిజైన్ చేస్తే భవిష్యత్‌లో ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉంటుందని కాంగ్రెస్ పార్టీగా ముందే చెప్పాం. ఇప్పుడు అదే జరిగింది" అని రాహుల్ గాంధీ విమర్శలు, ఆరోపణలు గుప్పించారు. " తెలంగాణలో రూ.లక్ష కోట్ల సంపద దోపిడీకి గురైంది. కాళేశ్వరం ప్రాజెక్టు సీఎం కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి ఏటీఎంగా మారింది. రాష్ట్ర సంపదను దోచుకుని తెలంగాణలో ప్రతి కుటుంబంపై అప్పు భారాన్ని మోపారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజలకు చెందేలా చూస్తాం. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళకు నెలకు రూ.2500 అందించనున్నాం. ప్రధాని మోదీ, కేసీఆర్ పాలనలో సిలిండర్ ధర రూ.1,200కు చేరింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం" అని రాహుల్ అన్నారు. అంబట్‌పల్లి, మేడిగడ్డ పర్యటనలో రాహుల్ గాంధీతో పాటు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యరావ్ ఠాక్రే, కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఉన్నారు.

**ప్రాజెక్టు వద్ద కాసేపు ఉద్రిక్తత**

రాహుల్ గాంధీ సందర్శన నేపథ్యంలో మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు భారీ ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వచ్చారు. 144 సెక్షన్ అమలు ఉందని, సందర్శనకు అమలు లేదని పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో అక్కడ టెన్షన్ వాతావరణ ఏర్పడింది. చివరకు రాహుల్‌కు ఏరియల్ సర్వే అనుమతి లభించడంతో కాంగ్రెస్ శ్రేణులు శాంతించాయి.

# నేడే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి

ఈ రోజుల్లోనే నామినేషన్లు దాఖలు చేసే అవకాశం వుంది. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచే అభ్యర్థుల ఎన్నికల ఖర్చును ఈసీ లెక్కలోకి తీసుకుంటుంది. నవంబర్ 3వ తేదీ నుంచి నవంబర్ 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13న నామినేషన్ల పరిశీలన.. ఈ నెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజున ఈసీ అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనుంది. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. మరోవైపు.. ఎన్నికల్లో పోటీ చేసే జనరల్, బీసీ అభ్యర్థులు రూ.10 వేలు.. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 5 వేలు డిపాజిట్ చేయాల్సి వుంటుంది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు ఐదుగురికి మాత్రమే రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయంలోకి అనుమతిస్తారు.

# కాంగ్రెస్‌తో సీపీఎం కటీఫ్

మొదటిపేజీ తరువాయి

ఇచ్చే అవకాశం లేదని గుర్తించి ఒంటరి పోటీకి సిద్ధమయింది. కాంగ్రెస సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో కమ్యూనిస్టు నేతలకు సీట్లే కేటాయిపంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. లెఫ్ట్ పార్టీలతో పొత్తు అవసరం లేదన్నారు. నాలుగు సీట్లు ఇస్తే ఓడిపోతారని జోస్యం చెప్పారు. హంగ్ అసెంబ్లీ వస్తే అది కాంగ్రెస్‌కి నష్టమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచాక రెండు ఎమ్మెల్సీ పదవులతో పాటూ, మరో రెండు మంత్రి పదవులు కూడా ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ కోమటిరెడ్డి మాటలను సీపీఎం పట్టించుకోలేదు. మ్యూనిస్టు పార్టీ నేతలు మొదట బీఆర్ఎస్ తో పొత్తులు పెట్టుకోవాలనుకున్నారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో... బఆర్ఎస్ పార్టీ చీఫ్ కేసీఆర్ ప్రత్యేకంగా కమ్యూనిస్టు పార్టీల నేతల్ని ఆహ్వానించి పొత్తులు పెట్టుకున్నారు. మునుగోడులో మాత్రమే కాదని.. తర్వాత కూడా కలిసి పని చేద్దామని ఆయన హామీ ఇచ్చారు. దాంతో మునుగోడులో బీఆర్ఎస్‌కు కమ్యూనిస్టులు మద్దతు ఇచ్చారు. అయితే అసెంబ్లీ ఎన్నికల సమయానికి కమ్యూనిస్టులతో పూర్తిగా తెగదెంపులు చేసుకున్నారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పూర్తి స్థాయిలో అభ్యర్థులను విడుదల చేశారు. దీంతో మోసపోయామనుకున్న కమ్యూనిస్టులు..తర్వాత తాము మాత్రమే కలిసి పోటీ చేయాలనుకున్నారు. ఇండియా కూటమిలో కలిసి పని చేస్తున్నందున .. కాంగ్రెస్ తో కలిసి పోటీ చేయాలని తర్వాత భావించి చర్చలు జరిపారు. చెరో రెండు సీట్లు ఇవ్వడానికి కాంగ్రెస్ అంగీకరించినా తర్వాత పరిస్థితి మారిపోయింది.

## 'మేడిగడ్డ' ను సగం కూల్చాల్సిన పరిస్థితి..

**విశాల భారతి, హైదరాబాద్:**

మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి వచ్చిందని ..కోట్లాది రూపాయల అవినీతితో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలితీసుకుంటే.. ఇప్పుడు ఆ ప్రాజెక్టే కేసీఆర్‌ను బలి తీసుకుంటున్నదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గుడినీ, గుడిలో లింగాన్నీ దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలన్నారు. కేసీఆర్ పాపం పండింది... కేసీఆర్ అవినీతి కుండ పగిలింది.. మేడిగడ్డ కుంగింది.. లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరైంది.. అని వ్యాఖ్యానించారు. మూడు రోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్తున్న రాహుల్‌గాంధీకి శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన అనంతరం మీడియాతో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ ఎంత అవినీతికి పాల్పడినా బీజేపీ కాపాడుతున్నదన్నారు. ఈ రెండు పార్టీల అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు, దాని పరిధిలోని బ్యారేజీలు బలవుతున్నాయన్నారు. కేసీఆర్ అంటే ఇంతకాలం ప్రజలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని చెప్పుకున్నారని, ఇప్పుడు కాళేశ్వరం కరప్షన్ రావు అని సంబోధించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు. ప్రాజెక్టును నిర్మించిన ఎల్అండ్‌టీ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఇంజనీర్లు, సీడీఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామన్నారు. మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి ఓడిపోతారని బీఆర్ఎస్‌కు స్పష్టత వచ్చిందని తెలిపారు. అందుకే కేసీఆర్ కేంద్రం సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. మోడీ కంకణం కట్టుకుని కేసీఆర్‌ను గెలిపించాలనుకున్నా అది జరగదన్నారు. తమరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని.... కేసీఆర్‌ను పడగొడుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఐటీ దాడుల వెనుక.. బీఆర్ఎస్, బీజేపీ కుట్ర!

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు రోజు రోజుకూ ఆసక్తికరంగా మారుతున్నాయి. సడెన్‌గా ఐటీ ఆఫీసర్లు సోదాలకు దిగడం కలకలం రేపుతోంది. ముఖ్యంగా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేతల ఇంట్లో తనిఖీలు చేయడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఈ దాడులను కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఓవైపు ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తున్న పరిస్థితిలో ఇలా విపక్ష సభ్యులపై దాడులకు దిగడం ఏందని వారు ప్రశ్నిస్తున్నారు.

**కాంగ్రెస్ శ్రేణులను భయపెట్టేందుకేనా?**

నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుండగా ఐటీ ఆఫీసర్లు సోదాలు చేయడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్‌పేట్ మేయర్, కాంగ్రెస్ నేత చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఇంట్లో గురువారం ఉదయమే ఐటీ ఆఫీసర్లు తనిఖీలు చేపట్టారు. పలు పేపర్లను పరిశీలించారు. పారిజాత ప్రస్తుతం తిరుపతిలో ఉండగా, ఆమె భర్త నరసింహారెడ్డి ఢిల్లీలో ఉన్నారు. సోదాలు చేస్తున్న సమయంలో నరసింహారెడ్డి ఇంట్లో తల్లి, కూతురు మాత్రమే ఉన్నారు. ఈ దాడుల వెనుక మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థిగా ఖరారైన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఇంట్లో కూడా సోదాలు జరిగాయి. ఏడు మందికిపైగా ఆఫీసరర్లు ఈ సోదాల్లో పాల్గొన్నారు. కోకాపేట పరిధిలోని ఈడెన్ గార్డెన్స్ లో కూడా ఐటీ ఆఫీసర్లు తనిఖీలు చేపట్టారు. ఇది ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బంధువుది అని ప్రచారం జరుగుతోంది. టార్గెట్‌చేసినట్లుగా కాంగ్రెస్ నేతల ఇండ్లపై ఈడీ దాడులు జరగటాన్ని టీ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. బీజేపీ, బీఆర్ఎస్ డైరెక్షన్ లోనే ఇదంతా చేస్తున్నారని వారు ఆరోపించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోనే ఈ తనిఖీలు జరగడంపై చర్చ నడుస్తోంది. ఇటీవలే బాలాపూర్ లడ్డూ కైవసం చేసుకున్న వంగేటి లక్ష్మారెడ్డి ఇంట్లో కూడా అధికారులు తనిఖీలు చేయడం కలకలం రేపింది.

**కేసీఆర్ యూటర్న్ అందుకేనా?**

గతంలో కూడా తెలంగాణలో ఈడీ, ఐటీ సోదాలు విస్తృతంగా జరిగాయి. అప్పుడు ప్రధానంగా బీఆర్ఎస్ నేతలే టార్గెట్ గా ఐటీ తనిఖీలు జరిగాయి. మంత్రి మల్లారెడ్డితోపాటు పలువురు బీఆర్ఎస్ నేతలపై ఐటీ రైట్స్ చేపట్టారు. కాని అనంతరం కాలంలో జరిగి రాజకీయ పరిణామాల మధ్య ఐటీ రైడ్స్ ఆగిపోవడంపై సర్వత్రా అనుమానాలు వ్యక్తం అయ్యాయి. కవిత మీద లిక్కర్ కేసు విచారణ సడెన్ గా ఆగిపోవడంపై కూడా పలు రకాల వార్తలు హల్చల్ చేశాయి. బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోయాయని, అందుకే అధికార పార్టీ నేతలపై దాడులు ఆగిపోయినట్లు జోరుగా ప్రచారం జరిగింది. ఇందుకు తగ్గట్లుగానే కొన్ని పరిణామాలు చోటుచేసుకోవడం కూడా ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. అధికార పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీని మార్చిన అప్పటి స్టేట్ చీఫ్ బండి సంజయ్ ను అనుహ్య పరిణామాల మధ్య తొలగించడం, సౌమ్యుడిగా, కేసీఆర్ కు కోవర్టుగా పేరున్న కిషన్ రెడ్డి బాధ్యలు అప్పగించడం చకచకా జరిగిపోయాయి. అలా అప్పటి వరకు నేషనల్ పాలిటిక్స్ అంటూ దూకుడుగా ప్రధాని మోదీపై ఇష్టానురీతిలో నోరు పారేసుకున్న గులాబీ బాస్.. కూతురు కవిత లిక్కర్ కేసుతో యూ టర్న్ తీసుకోవడం పలు అనుమానాలకు బీజాలు వేశాయి.

**బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనా?**

కాంగ్రెస్ పార్టీ నేతలు ఎప్పటినుంచో బాజాప్తగా బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆరోపిస్తూ వస్తోంది. నేషనల్ పాలిటిక్స్, స్టేట్ పాలిటిక్స్ లలో కాంగ్రెస్ దూసుకుపోవడం వారికి మింగుడుపడడం లేదు. అందుకే కుట్రపూరితంగా రెండు పార్టీ ఒక్కటై కాంగ్రెస్ పార్టీ నేతలపై దాడులకు తెగబడుతున్నారని, తద్వారా ప్రజల్లో కన్ఫ్యూజన్‌క్రియేట్ చేసేందుకు కేసీఆర్ టీం ప్లాన్ అని కాంగ్రెస్ నేతలు దుమ్మెత్తిపోస్తున్నారు. గతంలో తమ నేతలపై ఐటీ దాడుల విషయంలో బీజేపీలోని తెగ టార్గెట్ చేసిన బీఆర్ఎస్.. మధ్యలో తీవ్రత తగ్గించింది. తీరా ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ సోదాలు జరగటం చర్చనీయాంశంగా మారింది. అయితే రానున్న రోజుల్లో మరిన్ని సోదాలు జరిగే అవకాశం ఉందన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవడం రాజకీయ వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL PAGE
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily
3
శుక్రవారం, 03.11. 2023
హైదరాబాద్




# బిఆర్ఎస్ సర్కార్ పతనం ప్రారంభం

- ఆచారి

**విశాలభారతి,అమనగల్లు:**రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ పతనం ప్రారంభమైందని సీఎం కేసీఆర్ ఎన్నికల్లో అధికారం కోల్పోయి ప్రగతిభవన్ నుండి ఫామ్ హౌస్కు వెళ్లడం ఖాయమని కల్వకుర్తిబీజేపీ అభ్యర్థి ఆచారి చెప్పారు. గురువారం కడ్తాల్ మండలం చరికొండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన పల్లె చెల్కతండా, ముద్విన్ గ్రామాల్లోఇంటింటి ప్రచార నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈకార్యక్రమంలో కడ్తాల్ మండలం అద్యక్షుడు మాన్య నాయక్,గిరిజన మోర్చా నాయకుడు శైలాల్, రాందాస్,వీరయ్య, నరేందర్, మోహన్ రెడ్డి, మహేష్, భగిరథ్,జలగం రవి, సాయిలు, వెంకటేష్, నర్సిరెడ్డి, అభిలాష్ రెడ్డి,రేద్య,చందన్ బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల పెంపుకై సీస్ సర్వే

- ఎంఈఓ



**చిట్యాల,విశాలభారతి:** విద్యార్థుల్లో విద్యా ప్రమాణాల స్థాయిని తెలుసుకోవడానికి నేడు నిర్వహించబోయే రాష్ట్ర స్టేట్ ఎద్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కూకుంట్ల నరసింహ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల ఎంఆర్ సి కార్యాలయంలో అచీవ్ మేంట్ సర్వే పై పాఠశాల హెచ్ ఎం లకి గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ సర్వే 3,6,9 తరగతుల విద్యార్థులకు పరీక్షల రూపంలో నిర్వహించాలని, దీనికి సంబంధించిన ప్రశ్నాపత్రాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందని అన్నారు. పరీక్ష నిర్వహణకు అందరు ప్రధానోపాధ్యాయులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పరీక్షలు ఇంగ్లీష్, మ్యాథ్స్ సబ్జెక్టులలో బబ్లింగ్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్ పాల్పడకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని అన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న ఈ సర్వేలో భాగంగా రాష్ట్రంలో కూడా నిర్వహించడం జరుగుతుందని,పిల్లల్లో ఉన్న సామర్థ్యాన్ని తెలుసుకొని భవిష్యత్తులో విద్యావ్యవస్థలో తీసుకోవలసిన మార్పుల కోసం ఈ సర్వే ఉపయోగకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంప్లెక్స్ హెచ్ లు కరుణాకర్ రెడ్డి, బండకింది అంజిరెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్ సెకండ్ ఫేజ్ అడ్మిషన్లకు లాస్ట్‌ఛాన్స్

**ఈ నెల 11 వరకు పొడిగింపు**

**విశాల భారతి, హైదరాబాద్:** ఇంటర్ లో 2023 24 విద్య సంవత్సరానికి గాను మొదటి ,ద్వితీయ సంవత్సరం లో చేరేందుకు ఈ నెల 11 వరకు పొడగించినట్టు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రభుత్వ కళాశాలలో ఎలాంటి ఫీజు లేదని , ప్రైవేట్ కళాశాలలో మాత్రం లేట్ ఫీజు కింద రూ .2000 ఫీజు చెల్లిచాలని తెలిపారు .విద్యార్తులకు ఇదే చివరి అవకాశం కలించడం జరిగిందని , ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . అడ్మిషన్లు కేవలం అఫిలియేటెడ్ కళాశాలలో మాత్రమే తీసుకోవాలని ఇందుకోసం ఇంటర్ బోర్డు అధికారిక acadtsbie . cgg .gov .in , tsbie.cgg . gov .in వెబ్సైటు లో కళాశాలల వివరాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుసుకోవాలని సూచించారు .

# పదోతరగతి పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

**విశాల భారతి, హైదరాబాద్:** రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూల్ ను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ గురువారం విడుదల చేసారు . వచ్చే ఏడాది మార్చి 2024లో టెన్త్ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి వార్షిక పరీక్షల ఫీజు ను కట్టేందుకు విద్యార్థుల నుండి పరీక్షా ఫీజును కట్టించాలని రాష్టం లోని పాఠశాల ప్రధానపాధ్యాయులకు సూచించారు . ఈ ఏడాది నవంబర్ 17వ తేదీ లోపు విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. యాభై రూపాయల ఆలస్య రుసుముతో డిసెంబర్ 1 వరకు, రూ. 200తో డిసెంబర్ 11 వరకు , రూ. 500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 20వ తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం కల్పించారు . రెగ్యులర్ విద్యార్థులు రూ. 125, మూడు సబ్జెక్టులు, అంత కంటే తక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ. 110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ. 125 లుగా నిర్ణయించారు .కాగా వొకేషనల్ విద్యార్థులు కేవలం రూ. 60 చెల్లించాల్సి వుంటుందని అధికారులు పేర్కొన్నారు .



# కారు మనదే సర్కారు మనదే

- ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం
- కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు



**శేరిలింగంపల్లి విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి హ్యాట్రిక్ విజయం ఖాయమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలో చేపట్టిన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు హైదర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ మేరకు కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆయన ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే మళ్ళీ ఎమ్మెల్యేగా అరేకాపుడి గాంధీని మళ్ళీ ఒకసారి అవకాశం కల్పించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,నాయకులు నక్క శ్రీనివాస్,సాద బాలయ్య,సాద దానయ్య,ఎంఎ ఖదీర్,సాద రమేష్, మాధవి,లత,స్వప్న రెడ్డి,విమల,జుబెద,అశ్రఫ్ బిన్ హాది,సత్తార్,దారుపల్లి అనిల్, యాసిన్,పర్వీన్,బిజాన్ బీ, సద్దాం,ముజిబ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# 35 మందితో బీజేపీ థర్డ్‌లిస్ట్

**31 స్థానాలు పెండింగ్**

**ఎల్బీనగర్‌సామ రంగారెడ్డికి..**

**అంబర్ పేట కృష్ణయాదవ్‌కు..**

**విశాల భారతి, హైదరాబాద్:**
35 మంది అభ్యర్థులతో బీజేపీ థర్డ్‌లిస్ట్ గురువారం రిలీజ్‌చేసింది. అభ్యర్థుల ఎంపికపై బుధవారం ఢిల్లీలో పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశంలో చర్చించి థర్డ్‌లిస్ట్ ప్రకటించారు. ఫస్ట్‌లిస్ట్‌లో కమలం పార్టీ 52 మందికి చోటు కల్పించింది. సెకండ్‌లిస్ట్‌లో ఒకే ఒక్కరితో అనౌన్స్ చేసింది. థర్డ్‌లిస్ట్‌తో కలిపి మొత్తం 88 మంది అభ్యర్థులను పార్టీ ప్రకటించింది. కాగా 31 స్థానాలను ప్రకటించాల్సి ఉంది. ఈ స్థానాలు పెండింగ్ లో ఉంచింది. ఎల్బీనగర్‌సామ రంగారెడ్డికి, అంబర్ పేట స్థానాన్ని కృష్ణయాదవ్ కు, ముషీరాబాద్ పూస రాజుకు కేటాయించారు.
బీజేపీ థర్డ్ లిస్ట్ అభ్యర్థుల ప్రకటనలో భాగంగా హుస్నాబాద్, వేముల వాడ అసెంబ్లీ స్థానాలపై బండి సంజయ్ వర్సెస్ ఈటల అన్నట్లుగా పరిస్థితి మారడంతో ఆ రెండు స్థానాలను జాతీయ నాయకత్వం పెండింగ్ లో పెట్టింది. హుస్నాబాద్ స్థానం ఈటల తన అనుచరుడికి ఇప్పించుకోవాలని ప్రయత్నించగా.. బండి తన అనుచరుడికి ఇవ్వాలని పార్టీ కేంద్ ఎన్నికల కమిటీ సమావేశంలో పట్టుపట్టినట్లు తెలిసింది. హుస్నాబాద్ స్థానానికి బండి సంజయ్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి పేరును ప్రతిపాదించగా ఈటల జన్నపరెడ్డి సురేందర్ రెడ్డికి కేటాయించాలని ప్రతిపాదన చేసినట్లు సమాచారం. ఇక వేములవాడ విషయానికి వస్తే ఆ స్థానంలో వికాస్ రావుకు ఇస్తే తనకు అభ్యంతరం లేదని బండి చెప్పినట్లుగా సమాచారం. ఒకవేళ వికాస్ రావుకు ఇవ్వకుంటే ఈటలకు రెండు అసెంబ్లీ స్థానాల్లో పోటీకి అవకాశం కల్పించినట్లే తనకు కూడా కరీంనగర్ తో పాటు వేములవాడ స్థానాన్ని ఇవ్వాలని స్పష్టంచేసినట్లు తెలిసింది. కాగా ఈటల వేములవాడ స్థానాన్ని తుల ఉమకు కేటాయించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ రెండు స్థానాలపై ఇరువురు నేతలు పట్టుపడుతుండటంతో ఆ స్థానాన్ని హైకమాండ్ పెండింగ్ లో పెట్టింది.
జనసేనతో పొత్తు అంశంపై ఇప్పటికీ ఎలాంటి స్పష్టత రాలేదు. బీజేపీతో జనసేన పొత్తు దాదాపు ఖరారైనప్పటికీ ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తో చర్చించాకే ఎన్ని సీట్లు కేటాయిస్తారనేది చెబుతామని పార్టీ స్పష్టం చేసినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ తన సోదరుడు నాగబాబు తనయుడు వరుణ్ తేజ్ వివాహానికి విదేశాలకు వెళ్లారు. ఆయన తిరిగి వచ్చాక పొత్తుతో పాటు సీట్ల కేటాయింపు అంశంపై చర్చించి ఫైనల్ చేయనున్నట్లు తెలిసింది. అయితే పొత్తు కుదిరితే 9 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం.

| క్రమసంఖ్య | అసెంబ్లీ సెగ్మెంట్ | అభ్యర్థి పేరు |
|---|---|---|
| 01 | మంచిర్యాల | వీరబెల్లి రఘునాథ్ |
| 02 | ఆసిఫాబాద్ | అజ్మీరా ఆత్మారాంనాయక్ |
| 03 | బోధన్ | వడ్డి మోహన్ రెడ్డి |
| 04 | బాన్సువాడ | యెండల లక్ష్మీనారాయ |
| 05 | నిజామాబాద్ రూరల్ | దినేష్ కులాచారి |
| 06 | మంథని | చందుపట్ల సునీల్ రెడ్డి |
| 07 | మెదక్ | పంజా విజయ్ కుమార్ |
| 08 | నారాయణ ఖేడ్ | సంగప్ప |
| 09 | ఆందోల్ | పల్లె బాబు మోహన్ |
| 10 | జహీరాబాద్ | రామచంద్ర రాజనర్సింహా |
| 11 | ఉప్పల్ | ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ |
| 12 | ఎల్బీనగర్ | సామ రంగారెడ్డి |
| 13 | రాజేంద్రనగర్ | తోకల శ్రీనివాస్ రెడ్డి |
| 14 | చేవెళ్ల | కేఎస్ రత్నం |
| 15 | పరిగి | భూనేటి మారుతీకిరణ్ |
| 16 | ముషీరాబాద్ | పూస రాజు |
| 17 | మలక్ పేట | సురేందర్ రెడ్డి |
| 18 | అంబర్ పేట | కృష్ణయాదవ్ |
| 19 | జూబ్లీహిల్స్ | లంకల దీపక్ రెడ్డి |
| 20 | సనత్ నగర్ | మర్రిశశిధర్ రెడ్డి |
| 21 | సికింద్రాబాద్ | మేకల సారంగపాణి |
| 22 | నారాయణపేట | రతన్ పాండురంగారెడ్డి |
| 23 | జడ్చర్ల | చిత్తరంజన్ దాస్ |
| 24 | మక్తల్ | జలంధర్ రెడ్డి |
| 25 | వనపర్తి | అశ్వత్థామ రెడ్డి |
| 26 | అచ్చంపేట | దేవని సతీశ్ మాదిగ |
| 27 | షాద్ నగర్ | అందె బాబయ్య |
| 28 | దేవరకొండ | కేతావత్ లాలు నాయక్ |
| 29 | హుజూర్ నగర్ | చల్లా శ్రీలతారెడ్డి |
| 30 | నల్లగొండ | మాదగాని శ్రీనివాస్ గౌడ్ |
| 31 | ఆలేరు | పడాల శ్రీనివాస్ |
| 32 | పరకాల | డాక్టర్ పీ కాళిప్రసాద్ రావు |
| 33 | పినపాక | పోడియం బాలరాజు |
| 34 | పాలేరు | నున్న రవికుమార్ |
| 35 | సత్తుపల్లి | రామలింగేశ్వర్ రావు |

# వేణుగోపాల్‌కు టికెట్ ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి

- తోకల శ్రీనివాస్‌రెడ్డి ఏనాడైనా పార్టీ జెండా మోశారా?
- బీజేవైఎం శంషాబాద్ మండల నేత కిట్టు ముదిరాజ్





**హైదరాబాద్, విశాల భారతి:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బుక్క వేణుగోపాల్‌కు టికెట్‌రాకపోవడంపై బీజేపీ స్థానిక నాయకులు, క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. హైకమాండ్ టికెట్ ఇచ్చిన వ్యక్తి ఎప్పుడైనా పార్టీ జెండా మోసిండా..? అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలు చేసిన వారికి టికెట్ ఇస్తారా అని ఆరోపించారు. రాజేంద్రనగర్ టికెట్ తోకల శ్రీనివాస్‌రెడ్డికి ఎందుకు ఇచ్చారు..? బుక్క వేణుగోపాల్‌కు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని శంషాబాద్ మండల బీజేవైఎం వైస్‌ప్రెసిడెంట్ కనకమామిడి కిట్టు ముదిరాజ్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం మెంబర్ మాల్చలం మహేశ్ ప్రశ్నించారు. బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీని గెలవాలంటే వేణుగోపాల్‌కు మ్మెల్యే టికెట్ ఇస్తేనే సాధ్యమయ్యేదన్నారు. గురువారం థర్డ్‌లిస్ట్‌ప్రకటించిన సందర్భంగా వేణుగోపాల్‌పేరు లేకపోవడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. గత కొన్నేండ్లుగా బుక్క వేణుగోపాల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. దాదాపు 22 ఏండ్లుగా ప్రజా జీవితంలో ఉన్న ఆయన నియోజకవర్గంలో మచ్చలేని నాయకుడిగా, సౌమ్యుడిగా, ప్రజా నేతగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఇప్పటికైనా పార్టీ పునరాలోచించాలని కోరారు. లేకపోతే నియోజకవర్గ నేతలు శ్రీనివాస్‌రెడ్డికి పనిచేసే పరిస్థితి లేదన్నారు.

## టీడీపీ కాదు.. జనసేన మా భాగస్వామ్య పార్టీ

- తెలంగాణలో పవన్ కల్యాణ్ ప్రచారం
- రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

విశాల భారతి, హైదరాబాద్:
టీడీపీ కాదు.. జనసేన మా భాగస్వామ్య పార్టీ అని, పరస్పర లాభాలు ఉంటేనే పొత్తులు ఉంటాయని రాజ్యసభ సభ్యుడు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో పవన్ స్ట్రాటజీ వల్లే గెలిచామన్నారు. పొత్తుల్లో కొన్ని సీట్లు ఇతర పార్టీలకు ఇవ్వాల్సి ఉంటుందని, రాష్ట్ర ప్రయోజనాలే కాదు, దేశ ప్రయోజనాలు కూడా చూస్తామని తెలిపారు. నేతలు పార్టీ వీడినంత మాత్రాన మాకు నష్టం లేదని తేల్చిచెప్పారు. తెలంగాణలో ఎందుకు పోటీ నుంచి విరమించుకుందో టీడీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. టీడీపీ ఇప్పటి వరకు ఎక్కడ కాంగ్రెస్ కు మద్దతు ఇస్తున్నామని చెప్పలేదని అభిప్రాయపడ్డారు.

# కక్ష సాధింపులో భాగమే ఐటీ సోదాలు

- బండి రమేష్ ఆరోపణలు
- కాంగ్రెస్ అధికారం లోకిరాగానే బీఆర్ఎస్ నేతల ఆస్తులు పై విచారణ
- యాగం ఎవరి కోసం? సీఎం కెసిఆర్ పై ఫైర్






**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని ఆయన వివరించారు.టిఆర్ఎస్ అధికారంలో సీఎం కేసీఆర్ మంత్రులు ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకుని, ఆర్థికంగా స్థిరపడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేల ఆస్తులపై విచారణ చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు

**సీఎం కెసిఆర్ రాజ శ్యామల యాగం**

సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో తలపెట్టిన రాజ శ్యామల యాగం పై ఆయన నోరుమెదుపారు. ద్వాపర యుగం, త్రేతా యుగం లో సనాతన ధర్మం ఆచరిస్తూ చేసే యాగాలు బాగుంటాయి వాటిని మనం గౌరవించాలి కానీ ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో రాజశ్యామల యాగం ఎవరి శ్రేయస్సు కోసము తలపెట్టారో జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**కావాలనే కాంగ్రెస్ నేతల పై ఐటీ సోదాలు**

దోచి దాచిన వాళ్లను మరిచి గత పది ఏళ్ల నుంచి అధికారం కు దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలపై కసితో ఐటీ సోదాలు నిర్వహించడం సీఎం కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని, భవిష్యత్తులో మా ప్రభుత్వం రానుందని, అప్పుడు దోచిన ప్రతి నాయకుడి నుంచి ప్రతి పైసా వసూల్ చేస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుని ఖజానా నింపుకున్నారని స్పష్టం చేశారు. కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ నేతల ఇండ్లపై కావాలని ఐటీ సోదాలు నిర్వహించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని గెలిచి అధికారం చేపట్టి,రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టెందుకు 1000 కళ్ళతో ఎదురుచూస్తున్నారు గుర్తు చేశారు. ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయినపల్లి డివిజన్లోని అంజయ్య నగర్,కట్ట మైసమ్మ నగర్ పలు బస్తీలు తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ సెక్రటరీ చెరిత కొంకన్,కూకట్పల్లి నియోజకవర్గం టీపిసిసి సెక్రటరీ దండుగుల యాదగిరి ,డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,ఆనంద్, కిరణ్ గౌడ్,శశిధర్,శంషుద్దీన్,శ్రీరాములు,శ్రీను, విజయ్ కాంత్,ఇతరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
REAL TALK
www.vishalabharati.com
epaper:vishalabharati.com
1 ANNIVERSARY
vishalabharathi Telugu Daily


# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 లకే గ్యాస్ సిలిండర్

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**



**బాల్కొండ,విశాలభారతి:** తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని,ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మెండోరా మండలం కోడిచర్ల,చాకిర్యాల్, సోన్ పేట్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ 5సంవత్సరాల క్రితం నియోజకవర్గానికి వచ్చి మన పసుపును మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. ఇప్పుడు మళ్ళీ వచ్చి మాయ మాటలు చెపుతున్నారని ప్రజలు ఆ మాటలను నమ్మొద్దని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆడబిడ్డలకు 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ప్రతి సంవత్సరానికి 15వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తామని తెలిపారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల సాయం అందిస్తామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళ ఖాతాలో ప్రతినెల 2500 రూపాయలు జమ చేస్తామని తెలిపారు.ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తామని తెలిపారు. చేయూత పథకం ద్వారా పింఛను 4వేలు రూపాయాలు అందిస్తామని తెలిపారు. ఆరోగ్య పథకం ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో అక్రమాలు జరుగుతున్నాయని అహంకారం పెరిగి పోయిందని అన్నారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# సీనియర్ జర్నలిస్ట్, ఆయన భార్య సీరియస్.. సాయం కోసం ఎదురుచూపు

**పాలకుర్తి, విశాల భారతి:** ప్రజల సమస్యలే ఆయనకు ప్రధానం. ప్రజా సమస్యల పరిష్కారానికి సర్వం త్యాగం చేస్తున్న ఎందరో జర్నలిస్టుల్లో ఆయన ఒకరు. తన భార్యాపిల్లల కంటే కూడా జనం సమస్యలే ఆయనకు ముఖ్యం. ప్రజల కంటే కూడా తనకు తన కుటుంబమే ఎక్కువ అని ఆయన ఏనాడు అనుకోలేదు. ఎన్నోసార్లు జనం చేత మన్ననలు పొందాడు. కానీ విధి ఆడిన నాటకంలో ఓడిపోయాడు. అనారోగ్యంతో ఆయన భార్య చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతుంటే ఏం చేయలేకపోయాడు. ప్రజా సమస్యల కోసం ఓ జర్నలిస్టుగా నిరంతరం పోరాడిన ఆయన.. తన భార్య విషయంలో మాత్రం నిస్సహాయకుడిగా మిగిలిపోయాడు. భార్య పరిస్థితిని తలచుకొని కుమిలిపోయాడు. ఈ క్రమంలోనే బీపీ డౌన్ కావడంతో బాత్రూంలో జారిపడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయం అయి హన్మకొండలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఓ వైపు తల్లి హైదరాబాద్ లో.. ఇంకో వైపు తండ్రి హన్మకొండలోని ఆసుపత్రుల్లో క్రిటికల్ కండిషన్ లో ఉన్న దుస్థితిని చూసిన వాళ్ల ఒక్కగానొక్క కుమారుడు కన్నీరుమున్నీరు అవుతున్నాడు. తన తల్లితండ్రుల చికిత్స కోసం సాయం చేయాలని వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన జలగం రాము గత రెండు దశాబ్దాలుగా జర్నలిస్టుగా పని చేస్తున్నాడు. ఆయన భార్య విజయలక్ష్మి మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ప్రైమరీ టీచర్ గా పని చేస్తోంది.

అయితే రక్తం తక్కువగా ఉండటంతో ఆమెను 20 రోజుల క్రితం హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. అయితే అక్కడ ఆమె పరిస్థితి ఏమాత్రం మారకపోగా హెల్త్ కండిషన్ మరింత క్రిటికల్ గా మారింది. దీంతో ఆమెను అత్యవసర చికిత్స కోసం హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఈ క్రమంలోనే ఆమె చికిత్స కోసం దాదాపు రూ.4 లక్షల వరకు ఖర్చుపెట్టుకున్నాడు ఆమె భర్త.అయితే ఆమె బాగు కావాలంటే దాదాపు ఏడెనిమిది లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. కానీ తన దగ్గర పైసా కూడా లేదు. భార్య దుస్థితిని తలుచుకున్న భర్త రాము.. బీపీతో బాత్రూంలో జారిపడ్డాడు. దీంతో ఆయన తలకు తీవ్ర గాయం అయ్యింది. అతడికి తీవ్ర రక్తస్రావం కావడంతో ఆయనను హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ప్రస్తుతం అతడి పరిస్థితి సీరియస్ గా ఉంది. ఓ వైపు తల్లి చావుబతుకుల మధ్య హైదరాబాద్ లో చికిత్స పొందుతుండగా.. మరో వైపు తండ్రి హన్మకొండలో సీరియస్ గా ఉండటంతో 9వ తరగతి చదువుతున్న వాళ్ల ఒక్కగానొక్క కుమారుడు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాడు. సాయం కోసం ఎదురు చూస్తున్నాడు. అనారోగ్య కారణాలతో అత్యవసర చికిత్స పొందుతున్న తన తల్లితండ్రులకు సాయం చేయాలని ఆ పసివాడు వేడుకుంటున్నాడు. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూ చికిత్స కోసం ఎదురు చూస్తున్న ఆ దంపతులకు సాయం చేయాలనుకునేవాళ్లు 6281120982 నెంబర్ కు ఫోన్ పే చేయగలరు.



# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**నేన్నల్ మండలంలో బహిరంగ సభ పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి వినోద్**

**బెల్లంపల్లి, విశాలభారతి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సభలో నెన్నెల మండల యువ నాయకుడు హరీష్ గౌడ్ అధ్వర్యంలో భారీ సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వినోద్ మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్న సమయంలో ఎన్నో పనులు చేసాము 4500 కుటుంబాలకు పెన్షన్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ... ,ఇల్లు లేనివారికి ప్రతీ ఒక్కరికీ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ.... ఇలాంటివి ఎన్నెన్నో ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నేను ఆస్తుల కోసం రాలేదు భూములను కబ్జా చేయడానికి రాలేదు.దుర్గం చిన్నయ్య నన్ను నాన్ లోకల్ అన్నడే మరి లోకల్ లో ఉండి పది సంవత్సరాలు నువ్వు ఏం చేసావ్ ఏం అభివృద్ధి చేసావ్ అని ప్రశ్నించి ఇప్పుడు నేను ప్రజలకు సేవ చేయడానికి నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నేను ఎలా అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రజల సాక్షిగా ప్రమాణం చేసిన గడ్డం వినోద్.ఈ కార్యక్రమంలో కారుకూరి రాంచెందర్, హరీష్ గౌడ్, నర్సింగరావు, సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అక్రమంగా పెన్షన్ పొందుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన.**



**చిగురుమామిడి,విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పిల్లి వెంకటయ్య అనే వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆసరా పింఛన్ ను అక్రమంగా తీసుకుంటున్నాడని, అతనిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన పిల్లి రమేష్ అనే యువకుడు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు గురువారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆసరా పెన్షన్ పొందుతున్న వెంకటయ్య ఇద్దరు కుమారులు జూనియర్ లైన్మెన్లుగా,కోడలు గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ పింఛన్ పొందుతున్నారని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్యదర్శి వారితో కుమ్మక్కై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పింఛన్ తొలగించకుండా వారికి వతస్తు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని ఆధారాలతో ఫిర్యాదులు చేసినప్పటికీ మండల అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శి ఎందుకు స్పందించడం లేదో చెప్పాలని వారు ప్రశ్నించారు.పేదవారికి అందాల్సిన పెన్షన్ ను అక్రమంగా తీసుకుంటున్నారని,ఇన్ని రోజులు తీసుకున్న పెన్షన్ డబ్బులను రికవరీ చేసి,నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులతోపాటు,ముగ్గురు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలనీ రమేష్ కోరారు.



# సోమారం లస్మన్నపల్లిలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వెన్నంపల్లి సహకార సంఘం సీఈఓ చెల్మెల్ల మల్లారెడ్డి.**

**సైదాపూర్,విశాలభారతి:** సైదాపూర్ మండలం లోని సోమారం లస్మన్నపల్లి గ్రామల లో గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెన్నంపల్లి సహకార సంఘం సీఈవో చెల్మెల్ల మల్లారెడ్డి గ్రామ రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం సీఈవో మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాలు మట్టి పిల్లలు లేకుండా నాణ్యతతో ఉండాలని రైతులను కోరారు. ఏ గ్రేడ్ వరి ధాన్యానికి రూ. 2, 203, బి గ్రేడ్ కు రూ.2,183 ధర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జీలు రాజబాబు భాస్కర్ రెడ్డి రైతులు అనగోని రమేష్ వీరగోని కనకయ్య బత్తిని శ్రీనివాస్ కోలే అశోక్ అమాలి సంఘం అధ్యక్షులు కచ్చు శ్రీనివాస్ కూనమల్ల రాజు మోలుగురి శ్రీనివాస్ దోకి శ్రీశైలం పాల్గొన్నారు.



# దుర్గం చిన్నయ్య గెలుపుకై సైనికుడిలా పనిచేయాలి

**పెద్దపల్లి ఎంపీ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత**



**బెల్లంపల్లి, విశాలభారతి;** బెల్లంపల్లి శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో కాసిపేట మండలంలోని కొండాపూర్ (యాప) లో నిర్వహించిన కాసిపేట మండల మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకుల సమన్వయ సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బిఆర్ఎస్ ప్రచార ఇంచార్జ్ డాక్టర్ బోర్లకుంట వెంకటేష్ నేత ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ మాట్లాడుతూ రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో దుర్గం చిన్నయ్య గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుల్లా పనిచేసి వారి గెలుపులో భారీ మెజారిటీ కోసం కృషి చేయాలని తెలిపి, ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో అనుసరించాల్సిన వ్యూహాంపై కార్యకర్తలకు వివరించడం జరిగింది.



# ప్రజా ఆశీర్వాద సభ"గ్రాండ్ సక్సెస్

- అంచనాలకు మించి జనం స్వచ్ఛంధంగా తరలివచ్చారు
- రాష్ట్రంలో బీఆర్ఎస్ ఘన విజయం,కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యం
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

**బాల్కొండ,విశాలభారతి:** బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్ స్పైస్ పార్క్ గ్రౌండ్ లో జరిగిన బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ"గ్రాండ్ సక్సెస్ అయ్యిందని, సభకు వేలాదిగా తరలివచ్చిన అన్ని వర్గాల ప్రజలు,ఇందుకు సహకరించిన వారందరికి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. తమ అంచనాలకు మించి జనం సభకు హాజరయ్యారని,కాలినడకన కొందరు, ఊరేగింపుగా మరికొందరు,సొంత వాహనాలపై ఇంకొందరు స్వచ్ఛంధంగా తరలివచ్చారన్నారు.తన పిలుపును గౌరవించి బాల్కొండ ప్రజలు అశేషంగా తరలివచ్చి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేశారని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. సభకు హాజరైన అశేష జనవాహిని మండుటెండను, ఆకలిని సైతం లెక్కచేయకుండా తెలంగాణ అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ప్రసంగాన్ని శ్రద్ధాసక్తులతో విన్నారన్నారు.రాష్ట్రంలోని 90కి పైగా సీట్లను బీఆర్ఎస్ గెల్చుకోవడం, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం తథ్యమని మంత్రి వేముల ధీమాగా చెప్పారు.సభ విజయ వంతం కావడంలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ,అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు,ప్రెస్ అండ్ మీడియా ప్రతినిధులు,పోలీసులు తదితర వర్గాలకు మంత్రి వేముల హృదయపూర్వక ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు



# ఎన్నికల నిబంధనలు పాటించాలి

**మాడుగుల పోలీస్ స్టేషన్ను సందర్శించిన రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్**




**విశాలభారతి,అమనగల్లు:** ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛావాయువులు ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ చెప్పారు. గురువారం మాడుగుల పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించారు.అనంతరం సిఐ రాజశేఖర్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలో 24 చెక్ పోస్ట్లను ఏర్పాటు చేసి రూ.40 కోట్ల డబ్బు, ఆభరణాలు సీజ్ చేసినట్టు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రజలు తమ వంతుగా సహకారం అందించాలని ఆయన కోరారు..ఎన్నికల నేపథ్యంలో మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఏడు మంది రౌడీషీటర్ లను చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో ఎస్ఐ ఉపేందర్ తదితరులు ఉన్నారు.




# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**బెల్లంపల్లి,విశాలభారతి:** సార్వాత్రిక ఎన్నికల దృష్ట్యా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం రోజున సర్కిల్ ఆఫీస్ నందు సర్కిల్ పరిధిలో ఉన్న బెల్లంపల్లి టూటౌన్, తాళ్ళగురజాల మరియు,నెన్నెల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చి రాబోయే ఎలక్షన్స్ లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో మెలగాలని వారికీ సూచిస్తూ ముందస్తు చర్యలో భాగంగా వారిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగినది. కార్యక్రమంలో సర్కిల్ ఎస్ఐ లు పాల్గొన్నారు.



# బీజేపీ ఆసిఫాబాద్ కేంద్రంలో నాయకుల సంబరాలు

**ఆసిఫాబాద్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ అసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అజ్మేరా ఆత్మ రామ్ నాయక్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది ఇందులో భాగంగా కార్యకర్తలు నాయకులు మిటయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మేరా ఆత్మరాం నాయక్ గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు అనంతరం టపాసులు కాల్చారు ఈ కార్యక్రమం లో మహిళ నాయకులు కొమరం వందన,రాధిక,సొల్లు లక్ష్మి,మండల అధ్యక్షుడు శ్రీదర్,నాయకులు విశాల్,సందీప్ రాథోడ్,జయ రాజ్,సంతోష్,యువ నాయకులు పులి సంజీవ్, ప్రకాష్,తిరుపతి,జగన్, పేంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా మా వైపే
# 60వేల మెజారిటీతో హ్యాట్రిక్ సాధిస్తా

- కనీ వినీ ఎరుగని రీతిలో కేసీఆర్ ఆర్మూర్ ప్రజా ఆశీర్వాద సభ
- విలేకరుల సమావేశంలోబీఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రెడ్డి వెల్లడి



**ఆర్మూర్, విశాలభారతి:** కాంగ్రెస్ అంటేనే కరెప్షన్ పార్టీ అని, అవినీతి తిమింగలమని ఆర్మూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఆర్మూర్ లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీతో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు."గాంధీభవన్ మెగా మాల్ లో టికెట్లు అమ్ముకునే బంపర్ ఆఫర్ స్కీము నడుస్తోంది.టిక్కెట్లు సేల్ కు కోట్లల్లో డీల్ జరుగుతోంది.కాంగ్రెస్ టికెట్లు బడా ఫ్యామిలీలకు రెండు, మూడు ఇస్తూ బడుగుల వర్గాలకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. నాటి ఆంగ్లేయులది, నేటి కాంగీయులది వంకరబుద్ధి.కాంగ్రెస్ ఈస్టిండియా కంపెనీ అయితే బీజేపీ నార్తిండియా కంపెనీ. ఈ రెండూ దేశాన్ని దోచుకునే దోపిడీ కంపెనీలే.కాంగ్రెస్ బలం కర్ణాటక నోట్లు. బీఆర్ఎస్ బలం తెలంగాణ ఓట్లు. బీజేపీ గుజరాత్ మోడల్ ఫేక్. కర్ణాటకలో కాంగ్రెస్ ది అవినీతి మోడల్" అని జీవన్ రెడ్డి నిప్పులు చెరిగారు.కేసీఆర్, ఉద్యమ ఫ్యామిలీపై ఎందుకంత అక్కసు అని నిలదీశారు.ఢిల్లీ నుంచి గల్లీ వరకు కాంగ్రెస్ పార్టీయే కుటుంబ పార్టీ. కేసీఆర్ ది కుటుంబ రాజకీయం అయితే ఉత్తమ్ కుమార్ రెడ్డిపద్మావతి రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,జానారెడ్డి రఘువీర్ రెడ్డి జైవీర్ రెడ్డి,మైనంపల్లి హనుమంత రావు మైనంపల్లి రోహిత్,మల్లు భట్టి విక్రమార్క మల్లు రవి, వివేక్ వెంకటస్వామి వినోద్ లవి కుటుంబ రాజకీయాలు కావా ?అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ కు మళ్లీ ఘోర పరాజయం తప్పదన్నారు. ఇక బీజేపీ ఆడకుండానే ఓడిపోయిందని జీవన్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేసీఆర్ దెబ్బకు గ్రౌండ్ లోకి దిగకుండానే బీజేపీకి మైండ్ బ్లాక్ అయిందన్నారు.బీజేపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదన్నారు.కాగా ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలంతా తన వైపే ఉన్నారని, 60వేల మెజారిటీతో హ్యాట్రిక్ సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.5వేల కోట్ల రూపాయలతో ఆర్మూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. ఆసరా పెన్షన్లు, రైతు, దళిత, బీసీ, మైనారిటీ బంధు, కల్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ మంచినీళ్లు, 24 గంటల కరెంటు వంటి పథకాలతో పాటు తాను సాధించిన బైపాస్ రోడ్లు, సిద్ధులగుట్ట ఘాట్ రోడ్డు, రూ.500 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, రెవెన్యూ డివిజన్, ఆర్మూర్ వందపడకల ఆసుపత్రి, అన్ని కుల సంఘాలకు నేను కట్టించిన ఫంక్షన్ హాళ్లు, 6వేల మంది వికలాంగుల అభిమానం, పంచగూడ వంతెన వంటివి తన ప్రచార అస్త్రాలని పేర్కొన్నారు.కనీ వినీ ఎరుగని రీతిలో శుక్రవారం కేసీఆర్ ఆర్మూర్ ప్రజా ఆశీర్వాద సభ జరుగుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలంతా సభకు హాజరై విజయవంతం చేయాలని జీవన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్లు మర గంగా రెడ్డి గారు,డాక్టర్ మధు శేఖర్ గారు, జడ్పీ చైర్మన్ దదన్న గారి విట్ఠల్ రావు మరియు ఆర్మూర్.నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి

- డిఈఓ బిక్షపతి
- పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

**చిట్యాల విశాలభారతి:** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. చిట్యాల మండలంలోని వెల్మినేడు, పెద్దకాపర్తి జిల్లా ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ఎలాంటి డౌట్స్ ఉన్నా కచ్చితంగా మీ ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మధ్యాహ్నం భోజనం పరీక్షించి మెనూ కచ్చితంగా పాటించాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం డి ఈ ఓ మాట్లాడుతూ కచ్చితంగా విద్యార్థుల ప్రజ్ఞ లబ్ధి తెలుసుకోవడానికి ప్రతి పాఠశాలలో సీస్ నిర్వహించాలని అప్పుడే విద్యార్థుల్లో సృజనాత్మకత తెలుస్తుందని తెలిపారు.
పదో తరగతి విద్యార్థుల నామినల్ రోల్స్ నేషనల్ ఐడి ప్రకారం ఎలాంటి తప్పిదాలు లేకుండా సరి చేసుకోవాలని విద్యార్థి హాజరు ప్రకారమే ఈసారి పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుతుందని విద్యార్థుల హాజరు శాతం ఎక్కువగా ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకి సూచించారు అదే విధంగా పదో తరగతి ఉత్తమ ఫలితాల కోసం లక్ష్య ప్రణాలికను ఏర్పాటు చేసుకుని ఉదయం ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పెద్ద కాపర్తి పాఠశాల హెచ్ ఎం పద్మజ, వెలిమినేడు ఇన్చార్జి హెచ్ఎం సుభాషిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# దళితులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**ములకలపల్లి రాములు**

**మునగాలవిశాల భారతి:** కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ రాజ్యాంగంలో సంక్రమించి హక్కులను ఉల్లంఘిస్తూ దళితులను పేదలను మోసం చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు. దళితుల సమస్యల పై డిసెంబర్ 4న చలో ఢిల్లీ రాష్ట్రపతికి కోటి సంతకాల సేకరణలో భాగంగా గురువారం మునగాల మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని బికేఎంయు జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ సర్కార్ భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దళితులకు ఆ రాజ్యాంగంలో కల్పించినటువంటి హక్కులను కాలరాస్తున్నారని వారు విమర్శించారు. దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు జరపాలని ఎస్సీ, ఎస్సీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానంలో దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు లాంటి మోసపు మాటలు చెప్పి దళితులను మోసం చేస్తున్నారని వారు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, సిఐటియు మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరే రామ కృష్ణారెడ్డి, కిన్నెర వెంకన్న, గడ్డం వెంకన్న, మాతంగి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఆరుద్రోత్సవం

**108 లీటర్ల ఆవు పాలుతో ఏకాదశ రుద్రాభిషేకం**



**పాలకుర్తి విశాల భారతి :** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని 'ఆరుద్రోత్సవం కార్యక్రమం మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్లతో అభిషేకం గర్భాలయ దీపోత్సవం పుష్పాలంకరణ విశేష నీరాజనములు మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. వైభవంగా నిర్వహించారు. ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో 15 గ్రామాల నుండి తరలివచ్చిన భజన బృందాలుభజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న అర్చకులు,సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# విద్యార్థిని చితకబాదిన ప్రధానోపాధ్యాయుడు

**పాఠశాల ముందు ఆందోళన చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు**

**సూర్యాపేట విశాలభారతి:** విద్యార్థులను చితకబాదిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలులోకి వచ్చింది. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ముందు ఆందోళన చేయడంతో విషయం బయటకు వచ్చింది. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏడవ వార్డు నందు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం నందు బుధవారం ప్రధానోపాధ్యాయుడు ఎం. రాములు గత 8 సంవత్సరాల నుంచి ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు పాఠశాలల్లో మొత్తం 53 మంది విద్యార్థులు ఉండగా అందులో 26 మంది బాయ్స్, 27 మంది గర్ల్స్ విద్యార్థులు ఉన్నారని, మొత్తం ముగ్గురు టీచర్లు ఇందులో పనిచేస్తున్నారు. విద్యార్థులను తమ కన్నబిడ్డల వలె చూసుకోవాల్సిన ప్రధానోపాధ్యాయుడు తరచూ ఫోన్ మాట్లాడుతూ ఫోన్ డిస్టర్బ్ అవుతుందన్న నెపంతో వేరే క్లాసులో పిల్లలు అల్లరి చేస్తుండడంతో నాలుగో తరగతి విద్యార్థులు అనుకొని ఒక్కసారిగా ఆగ్రహించి కర్రతో విచక్షణారహితంగా కొట్టాడు. నాలుగవ తరగతి కాసర్ల తన్మయ్ తండ్రి రవీందర్ రేణుక దంపతుల కుమార్తెను కర్రతో మొహం పైన కొట్టడంతో రక్తం కారుతుండడంతో విద్యార్థినిని డాక్టర్ వద్ద చికిత్స చేయించి, బాత్రూంలో కింద పడ్డ అని చెప్పు అని విద్యార్థిని బెదిరించాడని విద్యార్థి తల్లిదండ్రులు బోరున ఏడ్చుకుంటూ ఆందోళన వ్యక్తం చేశారు.మరో విద్యార్థి బండారి శ్రావ్య, నాలుగవ తరగతి లింగస్వామి, రాజేశ్వరి దంపతుల కుమార్తెను కూడా వీపు పైన విచక్షణారహితంగా కొట్టడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లి తమ తల్లిదండ్రులతో విషయం చెప్పడంతో ఒక్కసారిగా ఆందోళన చెంది, ప్రధానోపాధ్యాయుడునీ నిలదీయడంతో చిన్నగా బయటకు జారుకున్నాడని అన్నారు. అదే రోజు సాయంత్రం స్థానిక నాయకుల వద్దకు వెళ్లి తప్పు అయిందని మరోసారి జరగదని విద్యార్థుల ఇంటి దగ్గరికి వెళ్లి ప్రధానోపాధ్యాయుడు బ్రతిమాలాడని అన్నారు. ప్రధానోపాధ్యాయిని తీరు గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఇదే విధంగా పిల్లల్ని కొట్టడం జరుగుతుందని ఇది కొత్త కాదు అని, ఈ విషయంపై జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసిన ఇంతవరకు విచారణ చేయలేదన్నారు.ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చామని తెలిపారు. ఇదే పాఠశాలలో తరచూ ఒక ఉపాధ్యాయురాలు సెలవులు పెడుతుందని, విద్యార్థులకు సరైన విద్యను అందించకుండా కొట్టడం ఏంటని, పాఠశాలకు కు రావాలంటే విద్యార్థులు భయపడుతున్నారని తక్షణమే ప్రధానో ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించి మరో ఉపాధ్యాయిని కేటాయించాలని కోరారు. ఏది ఏమైనా ఒక ఆదర్శంగా ఉండాల్సిన ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో ఫోన్ వినియోగించకూడదన్న నిబంధనను తుంగలో తొక్కి తరచూ ఫోన్ మాట్లాడుతూ, ఇంట్లో చికాకులు విద్యార్థులపై చూపించడంతో పాఠశాల విద్యార్థులను స్లీపర్ పనులు చేయిస్తూ,వాళ్లను భయ భ్రాంతులకు గురిచేస్తూ ఉండడం విస్మయానికి గురిచేసింది.



# చట్టసభల్లో కమ్యూనిస్టు సభ్యులు ఉండాలి

**చిట్యాల విశాలభారతి:** చట్టసభల్లో కమ్యూనిస్టు సభ్యులు ఉండాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో గురువారం నాడు స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పాలక పక్షాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టడం కోసం కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిస్టు సభ్యులు శాసనసభలో లేకపోవడం వల్ల పేద ప్రజల గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.అసెంబ్లీ ఎన్నికలల్లోకాంగ్రెసు పార్టీ తో సిపిఎం కు సర్దుబాటు లేకపోతే నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడెం, నకరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో సిపిఎం అభ్యర్థులను పోటీ చేయడానికి సన్నద్ధమవుతుందని అన్నారు. ఈ నెల మూడో తేదీనాడు మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు , గ్రామ శాఖ కార్యదర్శి లు,వివిధ ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు హాజరు కావాలని కోరారు. జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ,నారి ఐలయ్య ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ,మేక అశోక రెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ,అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్,జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకటేశ్వర్లు, జిట్ట సరోజ,లూర్థు మారయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, అరూరి శ్రీను, చెరుకు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జఫర్‌గడ్ మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ గా తీగల కరుణాకర్ రావు



**జఫర్‌గడ్ విశాల భారతి :** భారత రాష్ట్ర సమితి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్లను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా జఫర్‌గడ్ మండలం ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ గా క్లస్టర్ ఇంచార్జి, పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావును నియమించారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో నాకు జఫర్ గడ్ మండలం ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ గా నియమించిన బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి,నా నియామకానికి సహకరించిన జఫర్ గడ్ ముఖ్య నాయకులకు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జఫర్ గడ్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విస్నూర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

**ఇంటింటి ప్రచారంలో జోరందుకున్న బీఆర్ఎస్**



**పాలకుర్తి విశాల భారతి:** పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామం లో గురువారంబీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు, గ్రామ సర్పంచ్ నకీర్తి యాకయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, యూత్ నాయకులు గజ్జి సంతోష్ కుమార్ గ్రామ ఇన్చార్జ్ తో కలిసి పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుతూ ప్రచారం చేపట్టారు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు నీ భవితకు చేస్తుంది చేటు



**తొర్రూర్ విశాల భారతి:** అసెంబ్లీ ఎన్నికలలో ఓటుకు నోటు భవితకు చేస్తుంది చేటు విషయాన్ని అవగతం చేసుకోకుండా నేటి ఓటరు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతున్నాడని ఎన్నికల సంఘంసూచించింది. ప్రతి పౌరుడు వారి అమూల్యమైన ఓటును నిజాయితీగా వేసి, నీతి నియమాలను, ప్రజాసంక్షేమాన్ని ఎవరైతే కోరుకుంటారో ఆ వ్యక్తిని ఎన్నుకున్నప్పుడే మన ప్రాంత అభివృద్ధి, నియోజకవర్గ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని డెవలప్మెంట్ పై ప్రశ్నించే తత్వంలేకుండా అవుతుందని అన్నారు. డబ్బు కోసమో , మద్యం కోసమో ఏ పౌరుడైతే లోబర్చపడతాడో తను ఎన్నుకున్న నాయకున్ని నిలదీసే హక్కును, ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతాడు, కాబట్టి ప్రతి పౌరుడు ఇప్పటికైనా ఆ సాంప్రదాయానికి స్వస్తి పలికినిజాయితీగా సమర్ధత కల సేవా దృక్పథం గల మంచి నాయకున్ని ఎన్నుకొని ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మేధావులు అంటున్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**తొర్రూర్ విశాల భారతి:** తొర్రూరు మండల పరిధిలోనిసోమవారం గ్రామానికి చెందినకడెం శ్రీను కొద్ది రోజుల క్రితంరోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. అంతేకాకుండా గ్రామానికి రామసాని కొమరయ్య కూడా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమండ్ల ఝాన్సీ యశస్విని రెడ్డి ల ఆదేశానుసారం తొర్రూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, గ్రామ పార్టీ ఇంచార్జ్ దేవరకొండ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షులుకక్కర్ల సహదేవ్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనంతరం వారు వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మేడి అరుణ వెంకన్న, మునిగేటి గిరిధర్, గ్రామ పార్టీ నాయకులు మునిగేటి కొమురయ్య, సమ్మయ్య, మల్లేష్, రంగయ్య, సాంబయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి అభ్యర్థిని గెలిపించండి

**జిల్లా ఎన్నికల ఇంఛార్జి గోపీనాథ్ రెడ్డి**

**తొర్రూర్ విశాల భారతి:** రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లేగల రామ్మోహన్ రెడ్డిని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని వరంగల్, మానుకోట పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, బెంగళూరు ఎమ్మెల్సీ హెచ్ ఎస్ గోపీనాథ్ రెడ్డి అన్నారు.
స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్ ఆధ్వర్యంలో జరిగిన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి వచ్చాక బీసీలు ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని నరేంద్ర మోడీఇచ్చిన హామీతో రాష్ట్రంలో బిజెపి గ్రాఫ్ మరింత పెరిగిందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ప్రజలుస్థానికేతరుల పాలనతో అసంతృప్తితో ఉన్నారని చైతన్యవంతులని ఈసారి స్థానికులకే పట్టం కట్టాలని ఉవిళ్లూరుతున్నారని అన్నారు. స్థానికుడైన బిజెపి అభ్యర్థిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. గెలిచిన అనంతరం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరీ చేయించి కృషి చేస్తారని తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు మేనేజ్మెంట్ కమిటీ స్థానిక బిజెపి శ్రేణులనుసమన్వయం చేసుకొని సమయం కేటాయించి పాలకుర్తిలో కమలం జెండా ఎగురవేసే వరకు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి వరంగల్ పార్లమెంటు ఇంచార్జ్ మురళీధర్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, రాష్ట్ర జిల్లా నాయకులు రంగు రాము, పరుపాటి రామ్, మోహన్ రెడ్డి, కొలుపుల శంకర్, కోటేశ్వర్, దుబ్బ రాజశేఖర్, రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, పల్లె కుమార్, అలిసేరి రవిబాబు, బొచ్చు సురేష్, కమ్మగాని శ్రీకాంత్, రాజేష్, నవీన్, వెంకన్న, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా చిన్నస్వామి



**చిట్యాల విశాలభారతి:** చిట్యాల మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా జిట్ట చినస్వామి నియమితులయ్యారు.మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్న స్వామి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని యువతరం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

GENERAL PAGE

www.vishalabharati.com
epaper:vishalabharati.com

vishalabharathi Telugu Daily






# ఎదునూరి ఎంకన్న ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న**

**కేసముద్రం విశాల భారతి:** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని కామ్రేడ్ ఎదునూరి వేంకన్న స్తూపం పైన కేసముద్రం సబ్ డివిజన్ సహాయ కార్యదర్శి అన్నారపు హనుమంతు జెండా ఆవిష్కరించారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పిన్నోజు చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న, డివిజన్ కార్యదర్శి హలవత్ లింగన్న, జిల్లా నాయకులు ఎస్ కే బాబన్నలు మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు సామ పాపయ్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్, అరుణోదయ జిల్లా అధ్యక్షులు కుక్కమూడి యాకన్న, సజ్జనపు సరస్వతి, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపిని గెలిపించండి

**సంకినేని లక్ష్మి వెంకటేశ్వరరావు**

**సూర్యాపేట విశాలభారతి :** ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని సంకినేని లక్ష్మీ వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రం 17వ వార్డు చింతలచెరువులో మహిళలతో కలిసి ఇంటింటికి తిరిగి సూర్యాపేట బిజెపి అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మహిళలకు బొట్టు పెట్టి బిజెపి మేనిఫెస్టోను తెలియజేసే కరపత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందని గుర్తు చేశారు. బిజెపి పార్టీని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహాయంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అబిద్, కౌన్సిలర్లు మహాలక్ష్మి,,సరిత, వార్డు ఇన్చార్జి జనార్దన్, సురేష్,నాయకులు పరిపూర్ణాచారి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పోలోజు మౌనిక, పట్టణ అధ్యక్షులు శ్యామలాదేవి, లింగరాజు,సమత, నవీన్ చారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి అసెంబ్లీ ఎన్నికల్లో కోనపురి కవిత..?

**భువనగిరి విశాల భారతి:** నియోజవర్గ బిఆర్ఎస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటారని కోనపురి కవిత వెల్లడించారు మాజీ మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి టి ఆర్ టిఆర్ఎస్ పార్టీ బ్యూరో సభ్యులు కోనపురి సాంబశివుడు నుంచి రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో కొనాపురి కవిత భువనగిరి జిల్లా కేంద్రంలో ముఖ్య అనుచరుల రహస్య సమావేశం ఏర్పాటు చేసి ప్రజల నుండి ఒక బీసీ అభ్యర్థి రావాలని నినాదంతో పోటీలో ఉండాలని అనుకున్నారు అనుకున్నది వాస్తవమేనని తెలిపారు. కవిత దశాబ్ది కాలం నుండి రెడ్డి సామాజిక వర్గంలో మాత్రమే భువనగిరి వెళుతుందని దశా దశాబ్ది ఒక ఉద్యమ కారులకు కుటుంబం నుండి వచ్చిన నాయకురాలుగా భువనగిరి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమకారుల బీసీలను కలుపుకొని



నామినేషన్ వేస్తానని నామినేషన్ కు సిద్ధమైన సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

# పెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ తాతారావు

**పినపాక విశాల భారతి :** పినపాక మండలం ఈ.బయ్యారం లో గల సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ దుకాణాలపై ఏడిఏ తాతారావు, అగ్రికల్చర్ ఏవో వెంకటేశ్వర్లు గురువారం నాడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయానికి సంబంధించిన పెస్టిసైడ్స్ అదేవిధంగా విత్తనాల రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఏడిఏ తాతారావు మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు , పురుగు మందులుఇచ్చి మోసం చేయకూడదని అన్నారు. నకిలీ విత్తనాలు ఉన్నా పెస్టిసైడ్స్ నకిలీ మందులు ఉన్నా రైతులకు విక్రయించినా పీడీ యాక్ట్



కింద కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు , తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపి నాయకులు టిఆర్ఎస్ లో చేరికలు

**చౌటుప్పల్ విశాల భారతి:** మండలంలోని మందోళ్ల గూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బిజెపి నాయకులు కార్యకర్తలు సుమారుగా 100 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరిని మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు .పార్టీలో చేరిన నాయకులు వాకిటి శివారెడ్డి దొంత బోయిన నవీన్ చెక్క లింగస్వామి అంకురి శ్రీను బక్క రోణయ్య పిన్నింటి అరవింద్ తోట ఎల్లయ్య పల్సాం భాస్కర్ డి శివకుమార్ తదితరులు చేరడం జరిగింది. తదనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఎవరి వల్ల అభివృద్ధి చెందుతుందో ఆలోచించాలని కాంగ్రెస్ బిజెపి నాయకులు సీఎం సీట్ల గురించి కొట్లాడుకోవడానికి టైం సరిపోవట్లేదని ఇంకా వారు తెలంగాణను ఎలా అభివృద్ధి చేస్తారని ఈరోజు సీఎం కేసీఆర్ వల్ల తెలంగాణ అభివృద్ధిలో తీసుకెళ్తుందని కావున మరొక్కసారి కారు గుర్తుకు ఓటు అభివృద్ధి తోడ్పడాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ వాకిటి భూలక్ష్మి అమ్మ భూపాల్ రెడ్డి వాకిటి సత్తిరెడ్డి పిశాటి దర్శన్ రెడ్డి పిన్నింటి సత్తిరెడ్డి పాండు రెడ్డి నర్సిరెడ్డి మల్లారెడ్డి భానుచందర్ నరేందర్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బీఎస్పీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

- బూత్ కమిటీ ఇన్చార్జిలు కీలకం
- బీఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట విశాలభారతి .బీ ఎస్ పి పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని బీఎస్ పి ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట రూరల్ మండలం బీఎస్పీ పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశం గురువారం పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి తల్లికి ఎలాంటి పదవి రాలేదు కానీ,మంత్రి జగదీష్ రెడ్డి బంధువైన ఎంసీ కోటిరెడ్డి కి



ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని ఆరోపించారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పేరుతో 100 కోట్ల రూపాయలు అవినీతికి గురయ్యాయని పేర్కొన్నారు.మంత్రి జగదీష్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే అవినీతి పై నిరూపించుకోవడానికి వాణిజ్య మార్కెట్ సెంటర్ కు రావాలని సవాల్ విసిరారు. దొరల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేసి బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు.నియోజకవర్గంలోని మూడు పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి కూడా వట్టె జానయ్య యాదవ్ తోనే పోటీ అని అనుకునే స్థితికి వచ్చామని అన్నారు. మరో వారం రోజుల్లో జానయ్య యాదవ్ గెలుస్తాడని ప్రచారం మొదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.90 శాతం బహుజనులు ఉన్న బిఎస్పి పార్టీ కాకుండా సూర్యాపేట నియోజకవర్గం లో వేరే పార్టీ గెలవబోదని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. డిసెంబర్ 3 తరువాత బీఎస్పీ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త సగర్వంగా తలెత్తుకునే రోజు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దొరలపై చేస్తున్న మన పోరాటానికి బూత్ స్థాయి కమిటీ ద్వారా పోరాటంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ భూక్యా కాంత, మున్సిపల్ 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగా నాయక్,పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ నాయక్, మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, బీఎస్పీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు చాంద్ పాషా, మీర్ అక్బర్, రామన్నగూడెం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సూర సంధ్య వెంకన్న, మాజీ ఎంపిటిసి ముక్కాల పద్మ సుమన్, వల్లాల సైదులు, ఉపసర్పంచ్ కుంభం సుజాత వెంకన్న, నగిరి అన్వేష్,పార్టీ నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు




# బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా పై పిర్యాదు

**ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా బీ.ఆర్.ఎస్ కు ఆగని దాహం**

**మణుగూరు విశాల భారతి :** మణుగూరు మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో పినపాక ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ గురువారం నాడు సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా సమావేశానికి హాజరైన భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ పినపాక నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల నియమావలికి విరుద్ధంగా చేస్తున్న కార్యక్రమాల గురించి ఆర్ఓ కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పొందుపరిచిన అంశాలు.శేషగిరి నగర్ నందు రేగ విష్ణు ట్రస్ట్ ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా డబ్బులు పంచడం, మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం నందు ఎన్నికల కోడ్ బేకాతరు చేస్తూ రహదారి నిర్మించడం,పినపాక మండలం నందు బిఆర్ఎస్ కార్యకర్త చనిపోగా బహిరంగంగా ఓటర్లను ప్రభావితం చేసే విధంగా బీమా చెక్కు పంపిణీ చేయడం, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయి ఉండి తన సోషల్ మీడియా ఎకౌంటు నుండి ఓటర్లను ప్రభుత్వం చేసే విధంగా సర్వే రిపోర్ట్ పెట్టడం గురించి ఆర్ ఓ కి ఫిర్యాదు చేసారు. ఈ విషయాలపై గతంలో పినపాక ఆర్ ఓ కి చారవాణి ద్వారా ఫిర్యాదు చేసిన విషయాన్ని మరో మారు అర్ ఓ కి గుర్తు చేసారు. ఫిర్యాదుపై విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని ఆయన కోరారు.



# పద్మావతి రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

**మునగాల విశాల భారతి:** గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి, ఆకుపాముల గ్రామంలో ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు గ్రామంలో గడపగడపకు వెళ్లి గ్యారెంటీ కార్డులను అందజేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలందరికీ వివరించడం జరిగింది. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉత్తమ్ పద్మావతిని అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుపాముల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విలాస కవి రామరాజు, మాజీ ఎంపీటీసీ పోలంపల్లి వెంకటేశ్వర్ల, కొక్కిరేణి గ్రామ శాఖ అధ్యక్షులు నూక రంగయ్య, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి రావులపెంట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు విలాస కవి రమేష్ రాజు, ఆకుపాముల గ్రామ శాఖ అధ్యక్షులు జిల్లా వెంకటేశ్వర్లు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ జిల్లపల్లి గోపి, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు జ్వాలం జాను, రెడ్డేబాయిన నాగరాజు, వినోద్, వెంకటేష్, బాలెంల దావీదు, తాళ్లపాక మధు, బీసీ సెల్ నాయకులు పోలంపల్లి వీరేందర్ గౌడ్, పోలంపల్లి సతీష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వాహన తనఖీలో రూ.8 లక్షలు స్వాధీనం

**నడిగూడెం విశాలభారతి:** వాహన తనిఖీలో భాగంగా గురువారం సాయంత్రం ఐదు గంటల సమయంలో బరాఖత్ గూడెం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందిన కొండా రంగయ్య తండ్రి బుచ్చయ్య కారులో రూ.8 లక్షలు తీసుకెళ్తుండగా ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున వారికి సంబంధించిన ఆధారాలు చూపించనందున వాటిని స్వాధీనపరచుకొని ఫ్లయింగ్ స్క్వార్డుకి అప్పగించినట్లు ఎస్ఐ ఎం ఏడుకొండలు తెలిపారు. తనిఖీలో పోలీస్ సిబ్బంది జగన్నాథం, సక్రు నాయక్, నాగరాజ్ వీరబాబు పాల్గొన్నారు.

# పార్థివదేహాన్ని సందర్శించి టిపిసిసి సభ్యుడు

**దేవరుప్పుల విశాల భారతి:** మండలంలోని నల్లకుంట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బానోతు మోహన్ అమ్మగారు బానోత్ మాల్కి(55) మరణించారు .ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి మాల్కి భౌతిక దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన 'టిపిసిసి సభ్యుడు డాక్టర్.లకావత్ లక్ష్మి నారాయణ నాయక్'. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ బిక్షపతి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్,ధరావత్ తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ రవీందర్,



కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకన్న భాస్కర్,నరేష్,శ్రీను,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

**పందిటి క్రాంతికుమార్**

**నడిగూడెం విశాలభారతి:** నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పందిటి క్రాంతి కుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను దగా చేసిందని ప్రభుత్వంలో హయంలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్ట్ వారి కమిషన్లకు ఉపయోగపడిందన్నారు. నిరుద్యోగులకు నోటిఫికేషన్లు వేసి ఉద్యోగాలు ఇవ్వకుండా పేపర్ లీకేజీలతో కాలం వెల్లదీసిందన్నారు. ఉద్యోగాల వేటలో నిరుద్యోగులు కోచింగ్ ల పేరుతో అప్పుల పాలయ్యేలా చేసిన ప్రభుత్వంపై నిరుద్యోగులు ఓటుతో పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు. ఒక్కో నోటిఫికేషన్ రెండు సార్లు రద్దయి హైకోర్టు జోక్యం చేసుకుంటే తప్ప సజావుగా సాగలేదని ప్రభుత్వ నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుందని పేదవాడు ఎంతో



ఆత్రుతగా ఎదురుచూసిన సొంతింటి కల నెరవేరక పోవటం గృహలక్ష్మి కేవలం ఆన్ లైన్ కే పరిమితమైందని ప్రజలను దగా చేసిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని నిరుద్యోగులకు న్యాయం జరిగేలా కొట్లాడుతానని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కొరకు పాటుపడతానని నియోజకవర్గం ప్రజలందరూ సహకరించి మంచి ఆలోచనతో నాకు ఓటు వేయాలని కోరారు.



# పంచారామాల బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డి.సురేందర్**

**సూర్యాపేట విశాలభారతి:** కార్తీకమాసం సందర్భంగా ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి నాలుగు ఆదివారాల పాటు ఆర్టీసీ ఆధ్వర్యంలో పంచారామ దర్శనం కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డి.సురేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పంచారామాల ఆదర్శభాగ్యం పోస్టర్లను సిబ్బందితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్తీకమాసం సందర్భంగా పంచారామాలుగా పేరొందిన అమరావతిలోని అమరారామం భీమవరంలోని సోమారామం పాలకొల్లులోని క్షీరారామం ద్రాక్షారామంలోని ద్రాక్షారామం సామర్లకోటలోని కుమారారామం దర్శనాల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందన్నారు. ఈనెల 19వ తేదీ, ఈనెల 26వ (కార్తీకపౌర్ణమి), డిసెంబర్ 3వ తేదీన, డిసెంబర్ 10వ తేదీల్లో ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని, ఈ బస్సులు పంచారామాల దర్శనం చేయించి తిరిగి మంగళవారం తెల్లవారుజామున సూర్యాపేట ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు చేరుకుంటుందన్నారు. సూర్యాపేట నుంచి డీలక్స్ బస్సు చార్జీలు పెద్దలకు రూ.1800, పిల్లలకు రూ.900ల చొప్పున వసూలు చేయనున్నట్లు తెలిపారు. రిజర్వేషన్ సౌకర్యం ఉందని 9948303712 నెంబర్‌కు ఫోన్‌చేసి రిజర్వేన్ చేసుకోవచ్చని, ఫోన్‌పే, గుగుల్‌పే ద్వారాను చార్జీలను చెల్లించే వెసులుబాటు ఉందన్నారు. వివరాల కోసం 9032153066, 8247799393, 9951613278. 7382835305 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ నాగరత్న, బస్టాండ్ ఇంచార్జి ఖదీర్, పంచరామాల ఇంచార్జి రవినాయక్, జి.ఏకాంబరం, డిజి.రాజులు, ఎం.భాస్కర్, వీరయ్య, ఆర్.కిషన్, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.



# జానయ్య యాదవ్ కు మద్దతుగా యాదవ సంఘం నాయకులు

**దేవరుప్పుల విశాల భారతి:** బడుగు బలహీన వర్గాలకు చెందిన వట్టె జానయ్య యాదవ్ కు బీసీ బిడ్డలంతా మద్దతు తెలిపి పార్టీలకతీతంగా భారీ మెజారిటీతో గెలిపించాలని యాదవ సంఘం నాయకులు నీలారపు శ్రీపాల్ యాదవ్ అన్నారు. గురువారం సూర్యాపేటలో వట్టె జానయ్య యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల మద్దతు తమకు ఎల్లవేళలా ఉంటుందని బహుజన బిడ్డలందరూ మద్దతు తెలిపి సూర్యాపేట నియోజకవర్గం నుండి బహుజన్ సమాజ్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న వట్టె జానయ్య యాదవ్ ను బీసీలమంతా ఏకమై గెలిపించుకుందామని కోరారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల అభివృద్ధి కోసం తన ఉద్యోగాన్ని త్యాగం చేసి బహుజన్ సమాజ్ పార్టీలో చేరారని తెలిపారు. బానిస బతుకుల విముక్తి కోసం స్వాతంత్ర పోరాటం ఏ విధంగా చేసామో అగ్రకులాల పరిపాల నుంచి విముక్తి పొందాలంటే జానయ్య యాదవ్ ఏనుగు గుర్తు కు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మద్దతు తెలుపుతూ పిలుపునిచ్చారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**యాదాద్రి భువనగిరి విశాలభారతి:** అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామంలో టిఆర్ఎస్ అభ్యర్థి కిషోర్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రభుత్వం చేసిన పథకాలను వివరిస్తూ పథకాలను సాధించుకోవాలి అభివృద్ధి చెందాలని కేసీఆర్ ప్రభుత్వం రావాలి కేసీఆర్ సీఎం కావాలని కారు గుర్తుపైన వేయాలని కోరారు మరిన్ని అభివృద్ధి సంక్షేమాలను తీసుకొచ్చి ధర్మారంలో ప్రగతిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం జ్యోతి రాములు ఉప సర్పంచ్ మేకల సుజాత జగన్ గ్రామ శాఖ అధ్యక్షులు కత్తుల నరేష్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జక్కుల



యాదగిరి గ్రామ శాఖ అధ్యక్షులు మందుల నరసింహ టిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ ఎస్ పార్టీలను ఓడించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




**సూర్యాపేటవిశాలభారతి:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోబిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలోఆయన మాట్లాడుతూమతోన్మాదంవిధానాలు అనుసరిస్తున్నబిజెపిని ఓడించాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బిఆర్ఎస్ పార్టీని ఘోరంగా ఓడించాలన్నారు . సూర్యాపేట జిల్లాలో సిపిఎం పార్టీకి బలమున ఓటు బ్యాంకు కలిగి ఉన్నస్థానాలైన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో చేస్తామన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో పోటీ గురించి త్వరలో చర్చించిచెబుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత 17 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు తెలిపారు. మరో రెండు రోజుల్లోమిగతా స్థానాల తో పాటు పోటీ చేసే అభ్యర్థులను రాష్ట్ర కమిటీ ప్రకటిస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలనివిజ్ఞప్తి చేశారు. చట్ట సభలలో కమ్యూనిస్టుల కు చోటు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. కమ్యూనిస్టు అభ్యర్థులు చట్ట సభలలో ఉండటం మూలంగా కార్మికుల, రైతుల, ఉద్యోగ, ఉపాధ్యాయ,మహిళల, యువకుల, దళిత గిరిజన బడుగు బలహీనవర్గాల సమస్యలపై గళం ఎత్తటానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులకు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ రవి నాయక్, బుర్రి శ్రీరాములు, మట్టి పెళ్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కసిరెడ్డి నారాయణరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**విశాలభారతి,అమనగల్లు:** తలకొండపల్లి మండలంలోని ఖానాపూర్ గ్రామపంచాయతీ లో గురువారం ఎన్నికల్లో భాగంగా కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ నెల 30 వ. తేదీన జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న కసిరెడ్డి నారాయణ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.



## గార్ల న్యూడెమోక్రసీ కార్యాలయాన్ని ప్రారంభం

- **సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,**
- **ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జి సక్రు,**

**మహబూబాబాద్ గార్ల విశాల భారతి:** ప్రజా ఉద్యమాల అవసరాలకే గార్ల మండల కేంద్రంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ కార్యాలయం ప్రారంభించడం జరిగిందని పార్టీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య (ఐకేఎంఎస్ )జిల్లా కార్యదర్శి. జి సక్రులు అన్నారు. గార్ల మండలంలో సిపిఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ అనేక సంవత్సరాల నుండి ప్రజా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని ఈ క్రమంలోనే ఈ మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు పోడు భూముల పట్టాలపై వ్యవసాయ కూలి రేట్ల పెరుగుదలకు రాంపురం చెక్ డాం నిర్మాణం చేపట్టాలని అలాగే ఈ మండలంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు కొనసాగించిందని ఇప్పటికీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉందని ఈ క్రమంలోనే ప్రజా ఉద్యమాల అవసరరీత్య ఈ కార్యాలయాన్ని ప్రారంభించుకోవాల్సి వచ్చిందని బూర్జువా పాలక వర్గపార్టీలు ప్రజా అవసరిత్య కాకుండా వారి అవసరిత్యా ఆ కార్యాలయాలు ఉంటున్నాయని అలా కాకుండా విప్లవ పార్టీ కార్యాలయాలు ప్రజలకు ప్రజా అవసరాలకై అందుబాటులో ఉండే విధంగా ఉంటాయని వారన్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడేందుకు నిలయంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యాలయం ప్రారంభోత్సవానికి సిపిఐ ఎంఎల్ డివిజన్ మండల మట్టపల్లి, వీరభద్రం, సూత్రపు మనోహర్, బానోత్ మంగీలాల్, మాలోత్ మానియా, వాంకుడోత్ సక్రు, సర్వయ్య విలక్ష్మణ్, లక్ష్మీనారాయణ, జి మాధవరావు, భద్రాజి, శ్రీను, చిన్న తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే అభ్యర్థులను నిలదీయండి

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**

**మహబూబాబాద్ విశాల భారతి:** విద్యారంగాన్ని విస్మరించి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలక ప్రభుత్వాల అభ్యర్థులను అడుగడుగునా నిలదీయాలని ఎన్నికల్లో విద్యారంగాన్ని ఎలా అభివృద్ధి చేస్తారో ఆయా పార్టీలు మేనిఫెస్టోలో చేయాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. స్థానిక బట్టు అంజయ్య స్మారక భవనంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో ప్రస్తుతం పేద బడుగు బలహీన వర్గాలకు విద్య అందరికీ సమానంగా అందే పరిస్థితి లేదని అందరికీ సమాన విద్యను అందిస్తూ విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులను యువతను మోసం చేసి మోసపూరిత హామీలతో ఎన్నికలకి వస్తున్నాం బిఆర్ఎస్ ను ఓడించాలని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 5000 కోట్లు పెండింగ్స్ స్కాలర్షిప్ లు ఉన్న విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పాఠశాలలు శిధిలావస్థలో ఉన్నవాటి గురించి కనీసం పట్టించుకోవడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అరవింద్, అశోక్, జైపాల్, గణేష్, భారత్, రాంబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## దళితుల ఆత్మీయ సమ్మేళనానికి ఏర్పాట్లు పూర్తి

**ఆర్మూర్, విశాలభారతి:** ఆర్మూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనలు జరుగుతున్నాయి అందులో భాగంగానే త్వరలో దళితుల ఆత్మీయ సమ్మేళనానికి అన్ని ఏర్పాట్లును పూర్తి చేశారు గురువారం కమిటీ సభ్యులు సమ్మేళనం జరిగే ప్రదేశాన్ని ట్రాక్టర్ సాయంతో చదును చేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ ఫంక్షనల్ చైర్మన్ వెల్మల్ రాజన్న, వైస్ చైర్మన్ ఎర్రటి మోహన్ ,డైరెక్టర్లు మచ్చర్ల సాయన్న, శుభాకార్, కన్వీనర్ గాధారి లింగం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- **12వ వార్డు నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలు**
- **కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ విశాల భారతి:** నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు అన్నారు. కోదాడ పట్టణంలో ప్రచారంలో భాగంగా 12వ వార్డులో గడప గడపకు ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. నేటి నుంచి ఎలక్షన్లు పూర్తయ్యేంతవరకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. స్థానిక కౌన్సిలర్ గుండపనేని నాగేశ్వరరావు, పద్మావతి ల ఆధ్వర్యంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు చందా నిర్మల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కోనుగంటి వెంకటరెడ్డి తో పాటు వార్డులో సుమారు వంద కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మహబూబ్ జానీ, కౌన్సిలర్ గుండపనేని నాగేశ్వరరావు, పద్మావతి, వంగవీటి రామారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, ఆలేటి సత్యనారాయణ, విలాస కవి నరసరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరికలు

**పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో హస్తం గూటికి**

**పాలేరు విశాల భారతి:** కూసుమంచి మండల పరిధిలోని మల్లాయిగూడెం గ్రామపంచాయతీ రాజు తండాకు చెందిన 30 బీఆర్ఎస్ కుటుంబాల వారు భూక్య ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గురువారం వీరికి పార్టీ కండువాలు కప్పి ప్రసాద్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. మీ శీనన్న కార్యకర్తలకు అండగా ఉంటారని అభయం ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన అన్యాయం గురించి క్షేత్రస్థాయిలో వివరించి, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్లో చేరిన వారిలో భూక్య హుస్సేన్, భూక్య కృష్ణ, బాలు, తేజావత్ సంతోష్, ధరావత్ హరియా, నాగరాజు, వ డిత్య హుస్సేన్, ఉపేందర్, విక్రమ్, వాంకుడోత్ జీవన్, భూక్యాలాలు, నితిన్, హే మూల, సురేందర్ సైదులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి గోపి, బాధవత్ నరేష్, పల్లెబోయిన శ్రీనివాస్, మహేష్, లింగా నాయక్, భూక్యా మల్లయ్య, రవి, నాగేశ్వరరావు, మల్సూర్, రామారావు, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## సురేష్ అన్న ఆశయ సాధనకై పోరాడదాం

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు మండల వేంకన్న**

**మహబూబాబాద్ విశాల భారతి:** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాల సాధనకై పోరాడాలని సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న పిలుపునిచ్చారు. అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి బోడగుట్ట తండా రంగసాయి పేట గ్రామంలోని కామ్రేడ్ సురేష్ అన్న కామ్రేడ్ తేజవత్ కేవుల స్తూపాల పైన కామ్రేడ్ మండలం వెంకన్న కామ్రేడ్ ఎస్కే బాబాన్న లు జెండా ఆవిష్కరించారు. అనంతరం న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షతన జరిగిన సభలో కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ... విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేకమంది వీరులు అమరులయ్యారు కనుక ప్రతి సంవత్సరము ఒకటి నుండి తొమ్మిది వరకు సంస్మరణ సభలను నిర్వహించు కుంటున్నాం వారి ఆశయం దున్నే వాడికి భూమి కావాలి, పీడిత రాజ్యం రావాలంటే నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే సాధ్యమవుతుందని వారు అన్నారు. వారి ఆశయం కోసం తుద కంట ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలవత్ లింగన్న, సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న, డివిజన్ నాయకులు కామ్రేడ్ సామా పాపయ్య, చారి హరీష్, బానోత్ దేవేందర్, గ్రామ నాయకులు లింగంపల్లి, లింగయ్య, జంగిలి సోమ నరసన్న, బాలు, యాస రంగయ్య, కాడబోయిన శ్రీశైలం, పులిగిల్ల బాలమల్లు, రాసాల లింగయ్య, సోమిరెడ్డి, లక్ష్మయ్య, బిక్షం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిర**

**జఫర్ గడ్ విశాల భారతి :** అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిర అన్నారు. జనగామ జిల్లా జఫర్గఢ్ మండలంలోని తిమ్మాపురం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు వార్డ్ మెంబర్లు గొలుసుల సుధా రాజు,గోనె హరిత హరికృష్ణ,పులి నవ్య రాజు,గ్రామశాఖ ఉపాధ్యక్షు డు పులి శోభన్,మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు కోడిమాల సురేష్ రాధిక, గ్రామశాఖ మాజీ అధ్యక్షులు ఎర్ర రాజు శోభ,పులి సుమన్ గాదరి సదయ్య,పులి నరసయ్య కొమురయ్య, గాదరి జానీ రాములు, సదను చింటూ నరసయ్య, యాదయ్య,నరేష్ సోమయ్య,పెంటయ్య నరసయ్య అశోక్ కోడిమాల శేకర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గోనె వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆమె పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఇందిర మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9ఏండ్ల పాలనలో నియోజక వర్గ అభివృద్ధి ఏమాత్రం జరగలేదని అన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలే నాకు రాజకీయ బిక్ష పెట్టారని గొప్పలు చెప్పుకుంటున్న కడియం శ్రీహరి తన 30ఏండ్ల రాజకీయ చరిత్రలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా,మంత్రిగా,ఉప ముఖ్యమంత్రిగా,ఎంపిగా, ఎమ్మెల్సీగా ఉన్నత పదవులు పొంది నియోజక వర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోండి

**కోదాడ విశాల భారతి:** రమ్య రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని సత్యాగ్రహ దీక్ష కోదాడ మండల పరిధిలో రామలక్ష్మి పురం గ్రామంలో గురువారం రమ్యారెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొల్లు వెంకటేశ్వరరావు, టీపీసీసీ కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రమ్య రెడ్డి రమ్య రెడ్డి కి కార్పొరేట్ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక సంవత్సర క్రితం ప్రాణహిత యశోద కార్పొరేట్ ఆసుపత్రులు నిర్లక్ష్యం కారణంగా మంచి భవిష్యత్తు ఉన్న సాఫ్ట్వేర్ ఉద్యోగిని బలి కావడం జరిగిందని వారు అన్నారు. అప్పటి నుండి ఇప్పటి వరకు గ్రామం ప్రజలు రమ్య రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ అధికారులను మంత్రులను ఎన్నో దపాలుగా తమ ఆవేదనను తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు పలు సందర్భాలలో ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రులకు వంత పలుకుతూ పేద ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్న కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ గ్రామంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగినది అన్నారు. మూడు రోజుల క్రితం బీఆర్ఎస్ ఎంపీపై కత్తి దాడి జరిగిన క్షణాల్లోనే ముఖ్యమంత్రి మంత్రులు అప్రమత్తమై బీఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు మాలాంటి పేదలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించని ప్రభుత్వం ఇకనైనా ప్రభుత్వం మేలుకొని రమ్యరెడ్డికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పలు రాజకీయ పార్టీల నాయకులు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎంపీటీసీ సుమన్ రెడ్డి, సింగారం సర్పంచ్ శిరీష కొండారెడ్డి, గ్రామానికి చెందిన నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న స్వర్ణ భారతి ట్రస్ట్

**కోదాడవిశాల భారతి:** పట్టణంలోని 32వ వార్డులో అనారోగ్య సమస్యతో బాధపడుతూ మంచానికే పరిమితమైన పిడతల సైదులు కుటుంబానికి కోదాడ స్వర్ణ భారతి ట్రస్ట్ సభ్యులు అండగా నిలిచారు. గురువారం పట్టణంలోని వారి నివాసంలో పేదరికంతో ఇద్దరు పిల్లలతో ఇబ్బందులు పడుతున్న వారి భార్య కళ్యాణికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంతో పాటు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిడతాల సైదులు కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండదండలుగా ఉంటామన్నారు. వారి పిల్లల ఉన్నత చదువులకై ట్రస్ట్ పక్షాన తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. పేదరికంలో ఉన్న వారి కుటుంబానికి ఎవరైనా సహాయం అందజేయాలనుకునే వారు వారి సహచరని కళ్యాణి ఫోన్ నెంబర్ 9010777451 కు గూగుల్ పే, ఫోన్ పే చేసి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ కోశాధికారి ఇరుకుల్లా చెన్నకేశవరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పైడిమర్రి సత్తిబాబు, వెంపటి మధు, స్థానికకౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, బడుగుల సైదులు, యదా సుధాకర్, యదా శ్రీనివాసరావు, బండారు శ్రీను, వెంపటి ప్రసాద్, సంబశివా రావు తదితరులు పాల్గొన్నారు.



## మతి స్థిమితం లేని అనాథకు సపర్యలు చేసిన యువకుడు

**శాలిగౌరారం విశాలభారతి:** ఎక్కడో పుట్టి శాలిగౌరారం వచ్చి వీదుల్లో తిరుగుతున్న ఒక మతి స్థిమితం లేని అనాథను ఒక యువకుడు అక్కున చేర్చుకొని సపర్యలు చేసిన సంఘటన శాలిగౌరారం జరిగింది. శాలిగౌరారం మార్కెట్ రోడ్డు లో ఒక మతి స్థిమితం లేని అనాథ ఏడాది క్రితం వచ్చి వీధుల్లో తిరుగుతున్నాడు.. శాలిగౌరారం మండలం బాలిశెట్టిగూడెం గ్రామానికి చెందిన బట్ట చిన సైదులు అనాథను అక్కున చేర్చున్నాడు.అనాథకు పెరిగిన నెత్తి, గడ్డం ను తీయించాడు, స్నానం చేయించి నూతన వస్త్రాలు ధరింప చేశాడు. అనంతరం అన్నం పెట్టి ఆకలి తీర్చాడు. ఆనాథకు సపర్యలు చేసిన బట్ట చిన సైదులును పలువురు అభినందించారు.







# చియాన్ విక్రమ్ 'తంగలాన్' టీజర్ రిలీజ్


చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "తంగలాన్". ప్రముఖ దర్శకుడు పా రంజిత్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. పార్వతీ, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతోంది. పా రంజిత్ నీలమ్ ప్రొడక్షన్స్ తో కలిసి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ స్టూడియో గ్రీన్ పతాకంపై కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. "తంగలాన్" సినిమాను జనవరి 26న రిలీజ్ చేయనున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. బుధవారం హైదరాబాద్ ఏఎంబీ మల్టీప్లెక్స్ లో "తంగలాన్" సినిమా టీజర్ విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్, దర్శక నిర్మాత పా.రంజిత్, నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా, దర్శక నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి, హీరో సత్యదేవ్, డైరెక్టర్స్ బాబి, సురేందర్ రెడ్డి, కరుణ కుమార్, వేణు ఊడుగుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో చియాన్ విక్రమ్ మాట్లాడుతూ మా సినిమా తంగలాన్ టీజర్ రిలీజ్ ఈవెంట్ కు ఇక్కడికి వచ్చిన వారందరికీ థ్యాంక్స్. ప్రతిసారీ నా సినిమాల ఈవెంట్ కు పెద్ద వాళ్లు గెస్టులుగా వస్తుంటారు. ఈ సారి యంగ్ డైరెక్టర్స్, హీరోస్ వచ్చారు. వాళ్లు నా గురించి మాట్లాడుతుంటే హ్యాపీగా ఉంది. ఇప్పటిదాకా పోస్టర్, ఫస్ట్ లుక్స్ చూశారు. తంగలాన్ మూవీకి ఒక ఈవెంట్ లో మీతో డైరెక్ట్ గా ఇంటరాక్ట్ అవడం ఇదే తొలిసారి. నా ప్రతి సినిమాలో కొంత గొంతు మార్చి మాట్లాడుతుంటా. తెలుగు సినిమాలకు తమిళనాట ఆదరణ లేదు అనడం సరికాదు. అక్కడ తమిళ స్ట్రైట్ సినిమాల కంటే ఎక్కువ కలెక్ట్ చేసిన పరభాషా చిత్రాలున్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్, కాంతారను తమిళ ఆడియెన్స్ బాగా ఆదరించారు. అన్నారు.

# ఒక్కటైన వరుణ్ లావణ్య..

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి పెళ్లి ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్ గా జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఎ వేడుక కోసం వారం రోజులు ముందే కుటుంబ సభ్యులు అందరూ ఇటలీ వెళ్ళిపోయారు. అక్కడ పెళ్ళికి సంబంధించిన కార్యక్రమాలు జరిగాయి. అలాగే రాత్రి 7 గంటలకి వీరిద్దరూ ఏడడుగులు నడిచి పెళ్లితో ఒకటయ్యారు. వీరి పెళ్లి ఫోటోని నాగబాబు కొనెదల ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. కొత్త జీవితంలోకి అడుగుపెడుతున్న కొణెదల వరుణ్ తేజ్, లావణ్య కొణెదలకి అందరూ ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఈ ఫోటోలో వరుణ్, లావణ్య నమస్కరిస్తూ ఆశీర్వాదాలు తీసుకుంటూ ఉండటం విశేషం. ఇప్పుడు ఈ పిక్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీనికంటే ముందుగా వరుణ్ తేజ్ కి ఒక కారులో కుటుంబ సభ్యులు పెళ్లి మండపంలోకి తీసుకు వెళ్తోన్న విజువల్స్ వైరల్ అయ్యాయి. వీటిని మెగా అభిమానులు ట్విట్టర్ లో షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. అలాగే పవన్ కళ్యాణ్ వెనక్కి తిరిగి ఉన్న ఫోటో కూడా బయటకొచ్చింది. టీషర్ట్ వేసుకొని క్యాజువల్ స్టైల్ లో పవన్ కళ్యాణ్ సింపుల్ గా కనిపిస్తూ ఉండటం విశేషం. వీరి పెళ్లి వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగిందని ఈ ఫోటోల బట్టి అర్థమవుతోంది.

# అలియా ఎందుకు నో చెబుతుంది..?

RRRతో తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరైన బాలీవుడ్ భామ అలియా భట్ ఆ సినిమాలో సీత పాత్రతో సౌత్ ఆడియన్స్ ని ఆకట్టుకుంది. ఎలాంటి పాత్ర అయినా తన మార్క్ నటనతో మెప్పిస్తూ వస్తున్న అలియా అవార్డులు రివార్డులతో కెరీర్ సక్సెస్ ఫుల్ గా కొనసాగిస్తుంది. అయితే ట్రిపుల్ ఆర్ టైం లో తెలుగు సినిమాల్లో నటించడం పట్ల తమ ఆసక్తి గురించి చెప్పిన అలియా ఆ తర్వాత ఎందుకో ఇక్కడ అవకాశాలను అందుకోలేదు. అలియా దాకా అవకాశాలు వెళ్లలేదా లేదా ఆమే వచ్చిన సినిమాలను కాదన్నదా అన్నది తెలియదు కానీ అలియా మాత్రం ఆర్.ఆర్.ఆర్ తర్వాత ఒక్క సినిమాకు కూడా వార్తల్లో రాలేదు. ఆర్.ఆర్. ఆర్ తర్వాత బ్రహ్మాస్త్ర రిలీజ్ టైం లో ప్రమోషన్స్ కోసం తెలుగులో మాట్లాడి ఇక్కడ ఆడియన్స్ ని ఆశ్చర్యపరచిన అలియా అవకాశాలు వస్తే ఇక్కడ సినిమాలు చేస్తా అన్నట్టుగానే మూమెంట్ చూపించింది. అలియా కి ఇక్కడ సినిమాలు చేయాలని ఉన్నా బాలీవుడ్ లో వరుస సినిమాలు ఆమెను ఫ్రీ టైం లేకుండా చేస్తున్నాయి. సౌత్ లో పాగా వేయాలనే పెద్ద ప్లానింగ్ తోనే రాజమౌళి దర్శకత్వంలో ఆర్.ఆర్.ఆర్ సినిమాకు సైన్ చేసిన అలియా ఆ సినిమాలో ఊహించినంత క్రేజ్ తెచ్చుకుంది. అలియా మళ్లీ తెలుగులో నటించాలంటే మళ్లీ ఆర్.ఆర్.ఆర్ లాంటి కాంబో సెట్ అవ్వాలని అనుకుంటుంది. కొందరైతే ఎలాగు జక్కన్న ఆర్.ఆర్.ఆర్ లో చేసింది కాబట్టి నెక్స్ట్ మహేష్ తో చేస్తున్న సినిమాలో కూడా ఆమెను తీసుకుంటారని అంటున్నారు. ఆ వార్తల్లో ఎంత వాస్తవం ఉందన్నది తెలియాల్సి ఉంది. అలియా భట్ మాత్రం సౌత్ సినిమాల పై స్పెషల్ ఫోకస్ చేస్తుంది. ఈ ఇయర్ బాలీవుడ్ లో రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కథ, హార్ట్ ఆఫ్ స్టోన్ సినిమాల్లో నటించిన ఈ అమ్మడు జిగ్రా అనే సినిమాలో నటిస్తుంది.



# ఘనంగా ప్రారంభమైన ఆనంద్ దేవరకొండ డ్యూయెట్



స్టార్ హీరో ఆనంద్ దేవరకొండ నటిస్తున్న కొత్త సినిమా "డ్యూయెట్" ఇవాళ హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో లావిష్ మేకింగ్ తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దగ్గర పనిచేసిన మిథున్ వరదరాజ కృష్ణన్ "డ్యూయెట్"తో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్ గా నటిస్తోంది. హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్ లో "డ్యూయెట్" సినిమా ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకులు హరీశ్ శంకర్, చందూ మొండేటి, సాయి రాజేశ్,హీరో సత్య దేవ్ ఆనంద్ పేరెంట్స్ గోవర్థన్ దేవరకొండ, మాధవి అతిథులుగా హాజరయ్యారు. మూహూర్తపు సన్నివేశానికి హీరో హీరోయిన్లపై దర్శకుడు హరీశ్ శంకర్ క్లాప్ నివ్వగా... దర్శకుడు సాయిరాజేశ్, జ్ఞానవెల్ రాజా , సహ నిర్మాత మధుర శ్రీధర్ స్క్రిప్ట్ ను దర్శకుడు మిథున్ కి అందజేశారు. ఫస్ట్ షాట్ డైరెక్షన్ చందూ మొండేటి చేశారు. ఆనంద్ పేరెంట్స్ గోవర్ధన్ దేవరకొండ మాధవి దేవరకొండ కెమెరా స్విచ్ఛాన్ చేశారు.

# స్టన్నింగ్ సామ్..

స్టార్ హీరోయిన్ సమంత.. ప్రస్తుతం సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చి రెస్ట్ మోడల్ ఉంటున్న సంగతి తెలిసిందే. ఆ మధ్య వెకేషన్ ట్రిప్‌లు అంటూ ఫుల్ ఎంజాయ్ చేసిన ఈ భామ.. సోషల్ మీడియాలోనూ వాటిని షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కు టచ్‌లోనే ఉంది. మధ్య మధ్యలో ఫొటోషూట్స్ కూడా చేస్తూ అభిమానులను అలరించింది. తాజాగా పింక్ కలర్ శారీలో సిట్టింగ్ పోజు ఇచ్చి ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. చూపు తిప్పకోకుండా చేసే అందం, మైమరపించే నటనతో దాదాపు పదిహేనేళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా హవాను కొనసాగిస్తూ దూసుకుపోతోంది టాలెంటెడ్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు. గతంలో కన్నా ఆ మధ్య పుష్పతో తన స్టార్ డమ్‌ను మరింతగా పెంచుకున్న ఈ ముద్దుగుమ్మ.. వరుస పెట్టి సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ ముందుకు వెళ్తోంది. ఇంట్రెస్టింగ్‌గా టైటిల్‌అయితే రీసెంట్‌గా మయోసైటిక్ ట్రీట్‌మెంట్ సహా కాస్త ప్రశాంతంగా ఉండేందుకు సినిమాలకు బ్రేక్ ఇచ్చింది. అయినా సోషల్ మీడియాలో యమ రచ్చ చేస్తూనే ఉంది. ఇందులో భాగంగానే తన పర్సనల్ విషయాలతో పాటు హాట్ ఫొటోషూట్స్‌ను పోస్ట్ చేస్తూ ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. అయితే ఈ మూడు నాలుగు రోజుల నుంచి వరుసగా చీరలో అందాలను ఆరబోస్తూ రోజుకో ఫొటోను పోస్ట్ చేస్తోంది. తాజాగా పింక్ కలర్ శారీలో అదిరిపోయే పిక్‌ను షేర్ చేసింది. బ్యాక్ గ్రౌండ్ కలర్ కూడా మ్యాచింగ్ అయ్యేలా పింక్ వరల్డ్‌లో కనువిందు చేసింది. సిట్టింగ్ పోజులో పైటను పక్కకు జరిపి ఎద అందాలను ఎక్స్‌పోజ్ చేసింది. కాస్త స్మైలింగ్ కూడా ఇచ్చింది. ఈ ఫొటోకు ఓ వేదాంతం కూడా రాసుకొచ్చింది. "సుతిమెత్తనైన ఈ చక్కటి ఎంబ్రాయడరీ కలిగి ఉన్న పింక్ కలర్ చీర.. మీరు కలలు కనే ధైర్యాన్ని, దాన్ని సాకారం చేసుకునే అవకాశమున్న మాయాలోకానికి మార్గం చూపుతోంది. ఆకర్షితమైన ఈ మాస్టర్ పీస్ అందాలకు దాసోహమయ్యేందుకు సిద్ధంగా ఉండండి. ఎందుకంటే ఈ చక్కటి కలల ప్రపంచంలో నక్షత్రాల వెలుతురు నడుమ మీ హృదయం ఆకాశంలో తేలిపోతుంది" అని రాసుకొచ్చింది.



# 'జపాన్' యూనివర్సల్ ఎంటర్టైనర్

: హీరో కార్తీ

హీరో కార్తి తన 25వ చిత్రం 'జపాన్' తో ప్రేక్షకులని అలరించేందుకు సిద్ధంగా వున్నారు. జోకర్ ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ హైస్ట్ థ్రిల్లర్ ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్, ట్రైలర్, పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. జపాన్ 'దీపావళి' కానుకగా గ్రాండ్ గా థియేటర్స్ లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా హీరో కార్తి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు. 'జపాన్' ట్రూ స్టోరీ కాదు. కానీ వాస్తవ సంఘటనలు స్ఫూర్తి వుంటుంది. ఈ చిత్ర దర్శకుడు రాజు మురుగన్ రిపోర్ట్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయన చూసిన అనుభవాలు కూడా ఇందులో వున్నాయి. జోకర్ సినిమాకి ఆయనకు నేషనల్ అవార్డ్ వచ్చింది. జపాన్ లో మరో కొత్తకోణం ఆవిష్కరించారు. సినిమా చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ సినిమా స్క్రిప్ట్ చదువుతున్నప్పుడే ఇదే అవుట్ అఫ్ ది బాక్స్ మూవీ అనిపించింది. ఇందులో ప్రతి సన్నివేశం చాలా కొత్తగా ఒరిజినల్ గా వుంటుంది. అయితే జపాన్ అనే పేరు ఎందుకు పెట్టామో సినిమా చూస్తే అర్థమౌతుంది. జపాన్ లో కూడా సెటైర్ వుంది. మంచి డార్క్ కామెడీ పండింది. ఊపిరి సినిమాకి తమిళ వెర్షన్ డైలాగులు రాసింది ఆయనే. అప్పుడే ఆయన హ్యూమర్ చూసి షాక్ అయ్యాను. ఇందులో ఆ హ్యూమర్ ప్రేక్షకులకు సర్ ప్రైజ్ ఇస్తుంది. చాలా రోజుల తర్వాత మాస్ తో పాటు హ్యూమర్ సెటైర్ వున్న డిఫరెంట్ రోల్ ఇందులో చేశాను. రాజ్ మురగన్ నా కోసం ఒక కథ రాశారు. అందులో ఒక పాత్ర నాకు చాలా నచ్చింది. ఆ పాత్రతో ఒక కథ చెప్పగలమా అని అడిగాను. అలా వచ్చిందే 'జపాన్'. ఈ పాత్ర చాలా యూనిక్ గా వుంటుందని నాకు ముందే తెలుసు. ఈ పాత్ర కు కొత్త కార్తి కావాలి. దానికి తగ్గట్టే నన్ను నేను మార్చుకున్నాను. డబ్బింగ్ చెప్పినప్పుడు .. కార్తి వినిపిస్తున్నదు జపాన్ కావాలని అడిగారు దర్శకుడు. కొంతమంది పర్సనాలిటీకి వాళ్ళ వాయిస్ కి సంబంధం వుండదు. మనిషి దృడంగా వుంటారు కానీ వాయిస్ కాస్త లేతగా సన్నగా వుంటుంది.

